
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 22, జూలై 2025 16 పేజీలు



రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నుంచి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు చేసేలా చూడాలి

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

2 లో..

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త జూలై 21

అధిక వర్షా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విపత్తు నిర్వహణ సంస్థలను అప్రమత్తం చేయాలని, భారీ వర్షాల వల్ల సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలగాకుండా చూసుకోవాలని, ఒక్క హైదరాబాద్ లోనే 150 ఎస్ డి ఆర్ ఎఫ్ టీములు ఉన్నాయని, పోలీస్, జిహెచ్ఎంసి సహకారంతో హైద్రాబాద్ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. భారీ వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ శాఖ ద్వారా ముందస్తు హెచ్చరికలను తెలుసుకొని ఐసీసీ ద్వారా వర్షాలు వచ్చే ప్రాంతాలకు ముందే విపత్తు నిర్వహణ బృందాలను పంపించి నష్టాలను నివారించాలన్నారు. ఈ విషయంలో పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షాల సమయంలో పిడుగుపాటుకు మనుషులు, పశువులు చనిపోయే అవకాశం ఉందని, జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడైనా మనుషులు, పశువులు చనిపోతే వెంటనే సహాయం అందించేలా ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. వర్షాల వల్ల అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నివారణకు నీటి నిల్వ లేకుండా చూడాలని, దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్, ఫాగింగ్ ,పిచికారి చేయించాలని, ప్రభుత్వ డాక్టర్లందరూ అందుబాటులో ఉండాలని, మందులు

వయోవృద్ధులకు వేదన రాకుండా...

# చట్టాలు అండగా

పోషణ, సంరక్షణకు చట్టబద్ధహక్కులు

చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త

తల్లిదండ్రులను అశ్రద్ధపరిచే సంస్కృతి పెరుగుతున్న ప్రస్తుత యుగంలో వారికి న్యాయం



2 లో..

నకిలీ మద్యం తయారు చేస్తున్న వ్యక్తుల

# అరెస్ట్

832 లీటర్ల స్పిరిట్ 38 కాటన్ల విస్కీ బాటిల్స్ నకిలీ లేబుల్స్, ఎక్సైజ్ హీల్స్ స్వాధీనం

ఐదుగురిపై కేసు నమోదు

హుజూర్ నగర్ టౌన్, జూలై 21, ప్రభాతవార్త

హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో గల మేళ్లచెరువు మండలం రామా పురంలో నకిలీ మద్యం తయారు చేస్తున్న వ్యక్తులను తెలంగాణ ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్, స్థానిక ఎక్సైజ్



2 లో..

# నీటి విడుదలతో.. ఊరట



ముందుగా 3 వేల క్యూసెక్కుల నీరు విడుదల

వేగవంతం కానున్న వ్యవసాయ పనులు

ఆగస్టు 1 నుండి పూర్తిస్థాయిలో నీరు విడుదల

సాగునీటి ప్రణాళిక ఖరారు

సాగర్ ప్రాజెక్టులో పెరుగుతున్న నీటిమట్టం

హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాత



2 లో..



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తీవ్ర వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో వానాకాలం వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదు. రైతులు నెల రోజులుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మామూలు వర్షాలు కురుస్తుండడంతో రైతులకు అంతగా ప్రయోజనం కలగడం లేదు. దుక్కులు దున్నేందుకు, కరిగట్లు చేసేందుకు మాత్రమే కురిసిన వర్షాలు ఉపయోగపడ్డాయి. కానీ భారీ వర్షాలు కురవలేదు. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఊరట చెందారు. మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో రైతాంగము సంతోషాన్ని వ్యక్తం చేస్తుంది. రైతులు నారుమల్లు పోసి సిద్ధంగా ఉంచారు. ఎరువులు, విత్తనాలను కూడా సిద్ధం చేసుకుని నాట్లు వేసేందుకు సమాయత్తమయ్యారు. కానీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవపోవడంతో కొంతమేరకు వెనక పట్టు పట్టారు. ఈ నేపథ్యంలో సాగర్ ఎడమ కాలువ నీరు ఈ నెల 20న విడుదల చేయడంతో రైతాంగానికి ఊరట కలిగింది. సాగునీటి సమస్య ఆయకట్టు రైతులకు తీరనుంది. ఎడమ కాలువ నీరు విడుదలతో వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మరం కానున్నాయి. నీటి విడుదల తో ఆయకట్టులో జలకళ సంతరించుకుంది. వర్షా బావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు తగ్గడంతో బోర్లు, వ్యవసాయ బావుల్లో నీటిమట్టం తగ్గింది. దీంతో సరిపడా సాగునీరు లేక ఆందోళన

## నీటి విడుదలతో ఊరట

(మొదటి పేజీ తరువాయి..)

చెందుతున్నారు. ఈ క్రమంలో సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల రైతులకు ఉపశమనం కలిగించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 6. 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అధికారులు పేర్కొన్నారు. ముందుగా ఈనెల 21న ఎడమ కాలువకు మూడువేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. అవసరాన్ని బట్టి నీటి విడుదలను పెంచనున్నట్లు సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఆగస్టు ఒకటి నుంచి పూర్తిస్థాయిలో నీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఆ తర్వాత వారబంధి అమలు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. నీటి వృధాను అరికట్టే చర్యల్లో భాగంగా వారబంధిని విధించనున్నారు. ఆగస్టు 30 నాటికి నాట్లు వేసే కార్యక్రమం పూర్తికానున్నందున ఆ తర్వాత వారబందీ విధించేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఎక్కువ ఎకరాలు సాగర్ ఎడమ కాలువ కింద సాగు అవుతుంది. ఆయకట్టు లేని గ్రామాల్లో వ్యవసాయ బోర్లు, బావుల కింద వరి సాగు చేస్తున్నారు. విద్యుత్ మోటార్లు పై ఆధారపడ్డారు. భూగర్భ నీటిమట్టం తగ్గడంతో బోర్లు బావులు కింద రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నల్లగొండ సూర్యాపేట జిల్లాల పరిధిలో 60 వేల పైచిలుకు బోర్లు బావులు, 270 చెరువులు ఉన్నాయి. సాగర్ నీరు విడుదల తో వంటల సాగుకు ఉపయోగపడుతుంది. ఎడమ కాలువ పరిధి తెలంగాణలో 282 కిలోమీటర్లు పొడవు ఉంది. సూర్యాపేట జిల్లా వరకు 133.563 కిలోమీటర్లు ఉంది. దీని పరిధిలో 51 మేజర్లు ఉన్నాయి. ఈ మేజర్ల ద్వారా సూర్యాపేట జిల్లాలో 2,89,569 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఎడమ కాలువపై 47 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. ఈ పథకాల కింద 81,919 ఎకరాలు సాగు అవుతాయి. అంతేకాకుండా ఎడమ కాలువ కట్టలపై విద్యుత్తు మోటార్లను ఏర్పాటు చేసి వ్యవసాయ భూములకు నీరు పారించుకుంటున్నారు. రైతులు పలు రకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. వెదజల్లే పద్ధతి, డ్రం సీడర్ ద్వారా వరి సాగు చేస్తున్నారు. సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేసినప్పుడు ప్రాజెక్టులు 566.40 అడుగులు నీటిమట్టం ఉంది. ఇంకా వరద నీరు సాగర్ ప్రాజెక్టులోకి పైనుంచి వస్తుంది. సాగర్ ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 590 అడుగులు. శ్రీశైలం నుండి వరద నీరు సాగర్ ప్రాజెక్టులోకి వస్తుంది. దీంతో అధికారులు విడుదల చేసే క్యూసెక్కుల నీరు పెరిగే అవకాశం ఉంది. ప్రాజెక్టులో పూర్తిస్థాయి అన్నిటినిలువ సామర్థం 312.0450 టీఎంసీలు. వరద నీటితో టీఎంసీలు మరింత పెరగనుంది. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికారులు సాగునీటి ప్రణాళిక ఖరారు చేశారు. 9,23,500 ఎకరాలకు నీరు వివిధ ప్రాజెక్టుల కింద సరఫరా చేసేలా నిర్ణయించారు. నీటి కేటాయింపులు కూడా చేశారు. సాగర్ ప్రాజెక్టు పరిధిలో ఎడమ కాలువ కింద నల్లగొండ జిల్లాలో 1,44,727 ఎకరాల ఆయకట్టు ఉండగా వానాకాలం సాగుకు 16.50 టీఎంసీలు అన్నిటిని కేటాయించారు. ఏ ఎం ఆర్ పి ఎస్ఎల్బీసీ కింద 2,76,461 ఎకరాల ఆయకట్టు ఉండగా 28 టీఎంసీల నీటిని కేటాయించారు. డిండి ప్రాజెక్టు కింద 12,975 ఎకరాల సాగు నీరు అందించాలని నిర్ణయించారు. సూర్యాపేట జిల్లాలో ఎస్సారెస్పీ స్టేజ్ 2 కింద 2,14,080 ఎకరాలకు నీరు ఇవ్వాలని నిర్ణయించారు. అదేవిధంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు వచ్చే ఇన్ఫ్లో ఆధారంగా ఎంత నీటిని విడుదల చేయాలని అనేది ఖరారు కావాల్సి ఉంది. ఇక మూసి ప్రాజెక్టు కూడా నీరు విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు నీటి విడుదల షెడ్యూల్ కూడా విడుదల చేశారు. నాలుగు విడతలుగా నీరు విడుదల చేయాలని నిర్ణయించారు. 79 రోజులపాటు నీరు విడుదల చేస్తారు. ఈనెల 18 నుంచి ప్రాజెక్టులో నీటి నిల్వ ఉన్నంతవరకు విడుదల చేయాలని అధికారులు స్పష్టం చేశారు. మూసి ప్రాజెక్టు గరిష్ఠ స్థాయి నీటి మట్టం 645 అడుగులు. పూర్తిస్థాయి నీటి సామర్థం 4.46 టీఎంసీలు. మూసీ కింద నల్లగొండ సూర్యాపేట జిల్లాలో 35వేల ఎకరాల ఆయకట్టు ఉంది. నీటి విడుదలతో పూర్తిస్థాయి ఆయకట్టు సాగులోకి రానుంది. ఆన్ ఆఫ్ పద్ధతిలో మూసి ప్రాజెక్టు నీరు విడుదల చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రాజెక్టులకు నీరు విడుదల చేయడంతో వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మరం కానున్నాయి. రైతులంతా ఇక వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

అందుబాటులో ఉంచుకోవాలని, జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా ప్రాథమిక వైద్య ఆరోగ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేయాలని, అవసరమైతే అత్యవసర సమయాల్లో మందులు, ఇతర వైద్య సౌకర్యాల కు జిల్లా కలెక్టర్ల అకౌంట్లలో కోటి రూపాయల నిధులను ఉంచేలా చర్యలు తీసుకో వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటి విడుదలపై సమీక్షిస్తూ అవసరమైన చోట సాగు నీటిని ఇచ్చే విధంగా నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా సాగునీటిని విడుదల చేయాలని, వ్యవసా యం, నీటిపారుదల శాఖలు సమన్వయంతో నీటి నిర్వహణ చేపట్టాలని , కొన్ని ప్రాంతాలలో ఇప్పటికే 75!! చెరువులు నిండాయని, ప్రాజెక్టులు, చెరువులపై జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు సమీక్షించాలని, అవసరానికి తగ్గట్టుగా నీటిని విడుదల చేయాలని సూచించారు. రైతులు ఎరువులకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి యూరియా విష యంలో ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్లు ఎరువుల నిలువలపై ప్రతిరోజూ ఆయా షాపుల ముందు బోర్డులు ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎరువులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఎరువుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో ఉంచాలని ,ఎరువులను ప్రత్యేకించి యూరియాను ఇతర కార్యక్రమాలకు దారి మళ్లిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, యూరియా పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా చూడాలని, వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియాను దారి మళ్లిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఎరువుల పై జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి పబ్లిక్ ప్లేస్‌లలో వీటిని ఏర్పాటు చేయాలన్నారు. రేషన్ కార్డుల పై రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం ఇచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, 7 లక్షల పైన కొత్త కార్డులు ఇస్తున్నామని, 31,000 మంది రేషన్ కార్డులలో కొత్తగా నమోదయ్యారని, ఇదివరకే 96 లక్షల 95000 కార్డులు ఉన్నాయని ,సన్న బియ్యం వచ్చిన తర్వాత రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ పెరిగిందని, సన్న బియ్యం నూతన రేషన్ కార్డుల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఈనెల 25 నుండి ఆగస్టు 10 వరకు అన్ని మండలాలలో అధికారికంగా రేషన్ కార్డులు పంపిణీ చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, జిల్లాల ఇన్చార్జి మంత్రులు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకచోట రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొనాలని, జిల్లా కలెక్టర్లు అన్ని మండలాలలో సంబంధిత శాసనసభ్యులతో కలిసి రేషన్ కార్డుల పంపిణీకి హాజరుకావాలని, ఇందుకుగాను ఉమ్మడి జిల్లా కేంద్రంలో ముందుగా సమావేశం నిర్వహించి ఒక ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా నుండి మాట్లాడుతూ వర్షాలు కొద్దిగా ఆలస్యం అయినప్పటికీ ఎలాంటి ఇబ్బంది లేదని, యూరియాకు ఎలాంటి సమస్య ఉత్పన్నం కాదని భావిస్తున్నామని ,జిల్లా కలెక్టర్లు వర్షాలతో పాటు, రేషన్ కార్డులు, సీజనల్ వ్యాధులు,సాగునీటి విడుదల వంటి అన్ని అంశాలపై సరైన నిర్వహణ చేస్తే ఎలాంటి సమస్య ఉండదని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నీటిపారుదల, రేషన్ కార్డుల పై మాట్లాడగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ రాజనర్సింహ వైద్య, ఆరోగ్య విషయాలపై మాట్లాడారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ అంశాలపై మాట్లాడారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సింహాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టడంలో భాగంగా మారుమూల గిరిజన ప్రాంతాలకు మలేరియా కిట్లను ఎక్కువ పంపించాలని, అలాగే గిరిజన ప్రాంతాలలో సరైన ప్రసవ సమయాలను ముందే తెలుసుకొని ప్రసవానికి గిరిజన మహిళలను సమయానికి హాస్పిటల్ కి తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ప్రాణ, నష్టం ఆస్తి నష్టం జరగకుండా చూడాలని, రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసినట్లు గానే జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముఖ్యమైన అంశాలపై ప్రతిరోజు జిల్లా కలెక్టర్లు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు వివరాలను వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

**రోజు రోజుకు పెరుగుతున్న ప్రాజెక్టు నీటిమట్టం**

నాగార్జునసాగర్, ప్రభాతవార్త జులై 21

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతుంది,సోమవారం సాయం తానికి, 568.20,అడుగులకు చేరుకుంది, ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుంచి వరద ప్రవాహం క్రమంగా పెరగడంతో ప్రాజెక్టు నీటిమట్టం ఘననీయంగా పెరిగింది, పూర్తిస్థాయి నీటిమట్టం, 590, అడుగులు. ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుంచి ఇన్ ఫ్లో :67585, క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,ప్రాజెక్టు నుంచి దిగువకు 4618 క్యూసెక్కుల నీరువిడుదలవుతుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్ధం:312.0450,టిఎంసీ లు,ప్రస్తుతం నీటి సామర్ధం,252.0586,టిఎంసి లుగా ఉంది,శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు కొనసాగుతుంది సోమవారం సాయంత్రానికి ప్రాజెక్టు నీటిమట్టం,883.40,అడుగులుగా ఉంది,పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 215. 8070, ప్రస్తుత నీటి సామర్థం 206.5365, టీఎంసీలు గా ఉంది,ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్ ఫ్లో 1,39,678, కొనసాగుతుంది,విద్యుత్ ఉత్పత్తి ద్వారా,67,551,క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జునసాగర్ కు విడుదల చేస్తున్నారు,ఇందులో రైట్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా 32,236,లెఫ్ట్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా 35,315,క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది, ఇదే విధంగా వరద నీరు కొనసాగితే నాగార్జునసాగర్ ప్రాజెక్టు త్వరలోనే పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకునే అవకాశం ఉంది.

## నకిలీ మద్యం తయారు చేస్తున్న వ్యక్తుల అరెస్టు

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు ఆదివారం దాడి చేసి పట్టుకున్నారు. హైదరాబాద్ ఎక్సై జ్ టాస్క్ ఫోర్స్ సూపరింటెండెంట్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు మండలం రామాపురం కు చెంది న తోట శివ శంకర్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన సూర్య ప్రకాష్ ఇల్లు, షెడ్డును కిరాయికి తీసుకొని అందులో నకిలీ మెక్ డోల్ విస్కీ మద్యం ను స్పిరిట్, నీటితో కలిపి తయారు చేస్తున్నట్లు తెలిపారు. తాము దాడి చేసిన సమయంలో 832 లీటర్ల స్పిరిట్, 38 కాటన్ల విస్కీ సీసాలు, మెక్డోల్ కంపెనీకి సంబంధించిన నకిలీ లేబుళ్లు, అలాగే ఎక్సైజ్ హీల్స్ స్టిక్కర్లు, వందల సంఖ్య లో నకిలీ మెక్డోల్ ఖాళీ సీసాలు, అలాగే మద్యం తయారీకి సంబంధించిన ఇతర సామా గ్రి లభించిందని ఆయన తెలిపారు. నకిలీ మద్యం కేసుకు సంబంధించి ఇటీవల కాలంలో పక్కనున్న తెలుగు రాష్ట్రమై న ఆంధ్రప్రదేశ్ లోని అమలా పురం తదితర ప్రాంతాల్లో నకిలీ మద్యం పట్టుబడిందని ఈ విషయం లో ఆంధ్ర సరిహద్దు ప్రాంతం తెలంగా ణ నుంచి మద్యం తయారు చేస్తు న్నారా అనే అనుమానంతో తెలంగా ణ ఎక్సైజ్ అధికారులు ప్రత్యే క నిఘా పెట్టి నకిలీ మద్యం తయారు చేస్తున్న ప్రాంతాన్ని కనిపెట్టి ఐదుగురు వ్యక్తు లపై కేసు నమోదు చేశామని తెలిపా రు. ఈ కేసులో అరెస్టు చేసిన వారిలో ఇల్లు షెడ్ ఓనర్ సూర్య ప్రకాష్, లేబు ల్స్ సప్లై చేసిన రూతుల శ్రీనివాస్, స్పిరిట్ సప్లై చేసిన శ్రీకృష్ణ ఫార్మా కు చెందిన శివ చరణ్ సింగ్, దుర్గి కి చెందిన శ్రీరామ్ మహేష్ లను 4 గురిని అరెస్టు చేశామని మద్యం తయారు చేస్తున్న ప్రధా న నిందితుడు తోట శివశంకర్ పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

## వయోవృద్ధులకు వేదన రాకుండా... చట్టాలు అండగా

(మొదటి పేజీ తరువాయి..)

చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులను నిర్లక్ష్యం చేయడం నేరం అనే విషయాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వాలు చట్టబద్ధ చర్యలు తీసుకుంటున్నాయి. వయోవృద్ధుల రక్షణకు భారత ప్రభుత్వం శ్రద్ధ వహిస్తూ, వారికి అవసరమైన హక్కులను చట్టపరంగా కల్పించింది. కుటుంబ సభ్యులు తల్లిదండ్రులను పోషించకపోతే కఠిన చర్యలు తీసుకునే విధంగా ఇప్పటికే పలు చట్టాలు అమల్లో ఉన్నాయి.

చట్టాల రూపంలో వృద్ధులకు న్యాయం..

1956లో రూపొందించిన చట్టం ప్రకారం, రక్త సంబంధీకులు వృద్ధులను తప్పనిసరిగా పోషించాలి.

1999లో అమలైన "నేషనల్ పాలసీ ఆన్ ఓల్డర్ పర్సన్స్" ప్రకారం కొడుకులు, కూతుర్లు, మనవలు, మనవరాళ్లు ఇలా రక్త సంబంధీకులు వృద్ధుల సంరక్షణ బాధ్యత తీసుకోవాలి.

2007లో ప్రవేశపెట్టిన వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం ద్వారా 33 సెక్షన్లతో కూడిన నిబంధనల్ని రూపొందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ చట్టాన్ని 2011లో అమలుచేసింది.వృద్ధులకు చట్టపరంగా కల్పించిన హక్కులు ఇవే..

తల్లిదండ్రుల పోషణ బాధ్యత వారసులదే.

పిల్లలు బాధ్యత తీసుకోకపోతే తల్లిదండ్రులు ఆర్డీవో, కలెక్టర్, అప్పీల్ కమిటీల వద్ద ఫిర్యాదు చేయొచ్చు. ఆ ఫిర్యాదుల్ని 60 రోజుల్లో పరిష్కరించాలి.

పోషణకు నిరాకరించిన వారసులు రూ.10వేలు వరకు భృతి చెల్లించాల్సి ఉంటుంది.

ట్రిబ్యునల్ తీర్పును పట్టించుకోని వారసులకు జరిమానాలు, జైలుశిక్షలు విధిస్తారు.

వృద్ధులు రాసిచ్చిన ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు కూడా చట్టం కల్పించింది.ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఇలా..

ఆస్పత్రుల్లో వృద్ధుల కోసం ప్రత్యేక వార్డులు, క్యూలైన్లు, మరిన్ని వసతులు కల్పించాలి.

ఉచిత వైద్య పరీక్షలు, ఔషధాలు అందించాలి.

వృద్ధుల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం పోలీసులు, అధికార యంత్రాంగం చట్టపరంగా స్పందించాలి.రోడ్లపై ఉన్న అనాధ వృద్ధులను వృద్ధాశ్రమాల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు అవసరం.మానవత్వమే ముందు – ఆ తర్వాతే చట్టంతల్లిదండ్రులు దేవతలు కాదు, కానీ మనకు జీవితం ఇచ్చిన దేవత సమానులు. వారిని ప్రేమించడంలోను, ఆదరించడంలోను సంకోచించకూడదు. వారిని ఆదరించడం శ్రద్ధ కాదు – జవాబు దారితనంతో కూడిన బాధ్యత. మనకు చట్టం చెప్పకపోయినా మనసు చెప్పాలి. చెప్పకపోతే చట్టం కూడా చెబుతుంది.. శిక్షి స్తుంది అని గమనించాలి. కానీ, ఇప్పటి పరిస్థితుల్లో చట్టమే వారికి ఆశ్రయమవుతోంది. వారి ఆశీర్వాదమే మన బంగారు భవిష్యత్తు. వారిని వదలొద్దు. చట్టాన్ని మనం కాకుండా, మనం చట్టంలా ఉండాలి అని గ్రహించాలి.వృద్ధుల సంక్షేమానికి కార్పొరేషన్ అవసరం- పానుగుళ్ల అచ్చాలు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, చిట్యాలతెలంగాణ రాష్ట్రంలో 16 శాతానికి పైగా వృద్ధులున్నారు. వారి సంక్షేమానికి ప్రత్యేకంగా వయోవృద్ధుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఈ కార్పొరేషన్ ద్వారా వారికోసం ప్రత్యేక బడ్జెట్, నిధులను కేటాయించాలి. కేవలం చట్టాలు ఉండటం సరిపోదు. క్షేత్రస్థాయిలో చట్టాలు సక్రమంగా అమలుకావడం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తే వృద్ధుల హక్కులు మాటలకే పరిమితం అవుతాయి. అందువల్ల ప్రభుత్వం చొరవ తీసుకుని, చట్టాలను కఠినంగా అమలు అయ్యేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# కామ్రేడ్ వి ఎస్ అచ్చుతానందన్ పోరాటాలు చిరస్మరణీయం

## దొడ్డి కొమురయ్య భవన్లో సంతాప సభ

**నల్గొండ టౌన్ జూలై 21, ప్రభాతవార్త:** వి ఎస్ అచ్యుతానందన్ స్ఫూర్తి నేటి యువతరానికి మార్క్సిస్టు పార్టీకి శిరోధార్యం అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం వ్యవస్థాపక సభ్యులు కామ్రేడ్ వి.ఎస్ అచ్యుతానందన్ కేరళ రాష్ట్రం తిరువనంతపురం సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు హాస్పిటల్లో అనారోగ్యంతో మరణించినారు. వారి చిత్రపటానికి పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్లో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి మరణం పట్ల రెండు నిమిషాలు మోనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ.. 1964 లోసిపిఎం ఏర్పాటు చేసిన సభ్యుల లో వారు ఒకరిని అన్నారు. నాటినుండి తుది శ్వాస విడిచే వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పేద మధ్యతరగతి కార్మిక రైతు ఉద్యమాలలో పనిచేస్తూ సమసమాజ నిర్మాణ స్థాపన కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. 2006 నుండి 11 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పనిచేసి వారి కాలంలో అనేక భూసంస్కరణలు తీసుకువచ్చి వేలాది ఎకరాల భూమి పంపిణీ చేయడం జరిగిందని ఉచిత విద్య వైద్యం అందరికీ అందే విధంగా ఎంతగానో కృషి చేశారని అన్నారు. కేరళలో ప్రతిపక్ష నాయకుడిగా 15 సంవత్సరాలు పనిచేస్తూ అధికార ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం కోసం అనేక సలహాలు సూచనలు చేశారని అన్నారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జైల్లో నిర్బంధించిన మొక్కవోని దీక్షతో స్వాతంత్ర ఉద్యమం కోసం పనిచేశారని గుర్తు చేశారు. 2007 ఉమ్మడి జిల్లా కోదాడలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ అడవి హక్కుల చట్టం సమాచార హక్కు చట్టం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నిర్బంధాలు వచ్చిన తుది శ్వాస వరకు పేద ప్రజల పక్షాన పోరాడాలని కొనియాడారు. ఆయన సేవలు చిరస్మరణీయమని అలాగే ఆయన ఆశయ సాధన కోసం యావత్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన మరణానికి సిపిఐ ఎం నల్గొండ జిల్లా కమిటీ సంతాపం రాష్ట్ర కమిటీకి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సంతాప సభలో సిపిఎం నాయకులు నారీ ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండా శ్రీశైలం, ప్రభావతి, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, గంజి మురళీధర్, మహమ్మద్ సలీం, పీ నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, ఆవుట రవీందర్, కొండ వెంకన్న, కుంభం కృష్ణారెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, అద్దంకి నరసింహా, కందుల అశోక్, గుండాల నరేష్, బొల్లు రవీందర్ సర్దార్ అలీ పాలాది కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



# నేరాలు-దారుణాలు

## అంగవాడి కేంద్రంలో కోతుల వీరంగం

### కోతుల బెడద నుండి కాపాడండి సార్లు....!!

**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 21** నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంగవాడి కేంద్రంలో సోమవారం ఉదయం కోతులు వీరంగం వేశాయి, అగవాడి భవనం కిటికీ వెంటనుండి అవి లోపలికి ప్రవేశించి పుస్తకాలను వంట సామాగ్రిని చిందర వందర చేశాయి, కేంద్రంలో గల కోడిగుడ్లను పగలగొట్టి బియ్యాన్ని పార బోశాయి, కోతుల వీరంగాన్ని గమనించిన ప్రజలు చుట్టు పక్కల వాళ్ళు కర్రతో వాటిని తరిమికొట్టారు, కొన్ని రోజుల క్రితం గ్రామంలో భరతమ్మ గృహంలోకి ప్రవేశించి కోతులు ఆమెను ఆమె ఇంటి సామాగ్రిని, అత్యవసర వస్తువులను చిందరవందర చేశాయి, గుంపులు గుంపులుగా తిరుగుతున్న కోతులు ప్రజలను చిన్నపిల్లలను గాయపరుస్తున్నాయని, ప్రభుత్వ అధికారులు వెంటనే కోతులను పట్టించి అడవిలోకి వదలాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# ఆధ్యాంతం ఆహ్లాదకరం..

## అబ్బురపరిచిన (అ)పూర్వ విద్యార్థుల సమ్మేళనం




*కట్టంగూర్ జూలై 21, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కట్టంగూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990 1994 బ్యాచ్ విద్యార్థులు నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆధ్యాంతం అబ్బురపరిచింది. మూడు దశాబ్దాల క్రితం విద్యను అభ్యసించిన విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయుల కలయికతో సభా ప్రాంగణమంతా ఉల్లాసం, ఉత్సాహంతో ఉప్పొంగిపోయింది. మూడు దశాబ్దాల క్రితం ఇదే పాఠశాలలో ఇక్కడే చదివి నేడు వివిధ హోదాలలో, వివిధ వృత్తులలో స్థిరపడి ఉన్నవారు అంతా ఒకటిగా చేరటంతో సమావేశ ప్రాంగణమంతా సంతోషంతో విరజిల్లింది. అప్పుడు బోధించిన ఉపాధ్యాయుల బోధనలను స్మరించుకుంటూ విద్యార్థులు తమ ఉన్నతికి కారకులు మీరేనని కొంతమంది విద్యార్థులు సంతోషపడగా... మరికొంతమంది విద్యార్థులు మీరు బోధించిన విషయాలను మేము నిరక్ష్యం చేయడం వల్లే తాము వేరే వృత్తుల్లో స్థిరపడాల్సి వచ్చిందని కొంతమంది బాధను వ్యక్త చేయడం.. సమ్మేళనంలో ఒకింత ఆసక్తికర సన్నివేశం. ఇలాంటివి ఎన్నో ఆసక్తికర అనుభవాలను విద్యార్థులు వెల్లడించడం ఆత్మీయ సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ తాము నిత్య విద్యార్థులమేనని అప్పుడు బోధించిన దించిన గురువుల భోదనలు ఇప్పటికీ తమ మెదడులో మెదులుతూనే ఉంటాయని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. కార్య క్రమానికి ఉదయం 10 గంటలకు చేరుకున్న విద్యార్థినీ విద్యార్థులు హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి కి విద్యార్థులు అంతా కలిసి బోనాల ఊరేగింపు ద్వారా నైవేద్యం నైవేద్యం సమర్పించారు. అనంతరం పూర్వ ప్రధానో పాధ్యాయులు దోకూరు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేయగా, మృతి చెందిన ఉపాధ్యాయుల విద్యార్థిని విద్యార్థుల స్మరిస్తూ రెండు నిమిషాలు మోనం పాటించారు. అనంతరం విద్యార్థులు తమ అనుభవాలను, ప్రత్యేక పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ కలిసి పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో తోటి మిత్రులతో కలిసి ఆనందంగా గడిపిన మరుపురాని మధురమైన క్షణాలను తమ గురువులతో కలిసి పంచుకున్నారు. అనంతరం స్నేహితులందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. మధ్యాహ్న భోజన అనంతరం ఉపాధ్యాయులు తమ సందేశాల ఎన్నో విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా పూర్వ పిఈటి కత్తుల శంకరయ్య, పూర్వ తెలుగు ఉపాధ్యాయురాలు రమాదేవి, విద్యార్థిని, కవి వనం మంజు భార్గవిలు వేరువేరుగా ఆలపించిన పాటలు, భక్తి గీతాలు, కవితలు విద్యార్థులను ఎంతో అక్కట్టుకున్నాయి. అదేవిధంగా మిమిక్రీ ఆర్టిస్ట్ లింగయ్య తన మిమిక్రీ ద్వారా సభికులను మంత్ర ముగ్ధులను చేశారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు, మేమెంటోలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులకు మెమెం టోలు, కండువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు డోకూరి శ్రీనివాస్ రెడ్డి, జి.దామోదర్రెడ్డి, టి.చంద్రయ్య, కడవేరు పద్మయ్య, డి.యాదిరెడ్డి, పి చంద్రారెడ్డి, కత్తుల శంకర్, అంబటి అంజయ్య, ఎం.కనకరత్నం, ఎం.రమాదేవి, బి.శశికళ, డి. కళింగచారి, యర్కల సత్తయ్య, గఫూర్, పి.విఠల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని అన్ని విధాలుగా ముందుండి నిర్వహించిన పూర్వ విద్యార్థులు ఐతగోని లక్ష్మీనారాయణ గౌడ్, దోరెపల్లి ఏడుకొండలు, గంజి అశోక్ కుమార్, నిమ్మనగోటి శ్రీను లను పూర్వ విద్యార్థులు మెమోంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సాయి రెడ్డి మృతి పట్ల సంతాపం

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూలై 21*



మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన కోమటిరెడ్డి సాయి రెడ్డి అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ పప్పత్ రెడ్డి వెంకట్ రెడ్డి.మాజీ ఎంపీటీసీకోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య. పల్లె నరేందర్ రెడ్డి. కాసం నరసింహా. బొడిగె స్వామి.కోమటిరెడ్డి దశరథ రెడ్డి.కొండ అనిలల్. మానుపాటి నరసింహ తదితరులు పాల్గొన్నారు..

## సందీప్ కుటుంబానికి ఆర్థిక సాయం..

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూలై 21.*



నార్కెట్పల్లి పట్టణానికి చెందిన మేదరి సందీప్. ఇటీవల అకాల మరణం చెందినారు. ఆయన. కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన. నార్కట్పల్లి మండలం మాజీ జెడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. సందీప్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట మేడబోయిన రాంబాబు. కొమ్మన బోయిన రాజు.దూదిమెట్ల వెంకటేశ్వర్లు. జక్కలి సతీష్. మేద బోయిన సాయికుమార్. ముక్కెర మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## డిండి యస్.ఐగా సిహెచ్ బాలకృష్ణ

**డిండి, జూలై 21, ప్రభాతవార్త** డిండి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా సిహెచ్ బాలకృష్ణ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కాగా బాలకృష్ణ నల్లగొండ వి ఆర్ నుంచి డిండికీ బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం ఆయన విధులలో చేరారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై రాజు యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రశాంత వాతావరణానికి ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై కి పోలీస్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.



## ఎ ఐ సీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కు బీసీ నేతల వినతి

**నిడమనూరు ప్రభాతవార్త జులై 21** హాలియా పట్టణానికి వచ్చిన ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుపులేటి సైదయ్య నాయుడు, పున్న కైలాస్ నేత మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు నల్లగొండ జిల్లా అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వాలని ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు.



### సర్టిఫికెట్స్ పోయినవి

ముక్కామల సిరి d/o వెంకన్న గ్రామం. కొండకిందిగూడెం మండలం. కేతపల్లి.జిల్లా నల్గొండ. గారికి చెందిన ఒరిజినల్ పద వ తరగతి మెమో స్టడీ కండక్ట్స్ కేతేపల్లి నుం డి హైదరాబాద్కు పోతుండగా నకిరే కల్ బస్టాండ్ ప్రాంతంలో పడిపోయి నాయి దొరికినవారు ఈ క్రింది ఫోన్ నెంబర్ (9346014498)కు సంప్రదించగలరని మనవి.

# షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన

నడిగూడెం, జూలై 21, (ప్రభాతవార్త): ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, కోదాడ షీ టీం వారు మండల కేంద్రంలోనీ గురుకుల కళాశాల పాఠశాలలో షీటీమ్స్, సైబర్ నేరాలు,పోలీసు కళాబృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం సోమవారంనిర్వహించారు.నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె నరసింహ అధ్వర్యంలో షీ టీమ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎంకార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు.సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు




చేయాలని అన్నారు. అదేవిధంగా వేధింపులపై100 కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ నుఅతిక్రమించొద్దు అని అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టినతేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్ పెట్టుకోవాలని అన్నారు.అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ వాణి కోదాడ షీ టీం మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, పోలీస్ సిబ్బంది నరేష్, కళ్యాణ్,గోపి,పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి, విద్యార్థినిలు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.




## పెరిగిన ప్రవేశాలు

నడిగూడెం, జూలై 21, (ప్రభాతవార్త): జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రవేశాల సంఖ్య ఈ సంవత్సరం పెరిగింది. జిల్లాలో1209 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. 5 ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. గత సంవత్సరం 45,177 మంది చిన్నారులు చేరగా ఈ సంవత్సరం 47,308 మంది చిన్నారులు చేరారు. 2,131 మంది చిన్నారులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా చేరారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కొత్త ప్రవేశాలు పెరగడానికి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడంతో సత్ఫలితాలను ఇచ్చింది. అంగన్వాడి కేంద్రాల్లో తగిన సౌకర్యాలను కల్పించారు. అంతేకాకుండా గ్రామాల్లో, పట్టణాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల్లో చదువు పూర్తి చేసుకున్న చిన్నారులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేరుతున్నారు. వారికి అక్షరాలు అంకెలు తెలిసేలా ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నారు. ఈ మేరకు బోధన సామాగ్రిని అందుబాటులో తెచ్చారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపేందుకు శ్రద్ధ చూపుతున్నారు. ఇంకా అడ్మిషన్లు కొనసాగుతున్నాయి. మరింత మంది చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో చేరే అవకాశం ఉంది.

## వర్షంతో ఊరట చెందిన జనం

నడిగూడెం, జూలై 21, (ప్రభాతవార్త): జిల్లాలో రెండు మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు ఊరట చెందారు. ముఖ్యంగా అన్నదాతలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంటలు దెబ్బ తినకుండా ఉండేందుకు వర్షాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. పత్తి ఎండిపోకుండా వర్షాలు దోహదపడ్డాయి. అదేవిధంగా కంది, పెసర, మొక్కజొన్న, జొన్న తదితర పంటలకు వర్షం ఊపిరి పోసింది. లేని పక్షంలో మెట్ట పైర్లు పూర్తిగా ఎండిపోయే అవకాశం ఉండి. వరి సాగు చేసే రైతులు కరిగట్లు దున్నేందుకు వర్షము ఊరట కలిగించింది. ఇప్పటికే నారుమల్లు సిద్ధంగా ఉంచారు. కరిగట్లు చేశారు. మంచి వర్షాలు కురిస్తే నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో సాగర్ ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేశారు. దీంతో ఎడమ కాలువ కింద వ్యవసాయ పనులు ముమ్మరం కానున్నాయి. మరో రెండు మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## కస్తూర్బా గాంధీ కళాశాల ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలి

### ప్రత్యేక అధికారి సునీత రాణి

మునగాల జూలై 21 ప్రభాతవార్త: కస్తూరిబా గాంధీ కళాశాల కాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి బి .సునీత తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 2025 26 విద్యా సంవత్సరం కు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల నందు విద్య నభ్యసించేందుకు 2024 ,25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన నిరుపేద కుటుంబాలకు చెందిన అర్హత గల విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఈ విద్యా సంవత్సరం జూన్ నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. కళాశాల లో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థినీ ల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆమె తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు తమ యొక్క ధ్రువపత్రాలు తీసుకొని స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల కళాశాల ను సంప్రదించాలని అన్నారు. పాఠశాల లో ఇంటర్మీడియట్ సీటు పొందిన విద్యార్థులకు హాస్టల్ వసతి, భోజన సదుపాయం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, కళాశాల యూనిఫామ్ ఉచితం గా ఇవ్వనున్నట్లు తెలిపారు.



## విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించిన ఎమ్మెల్యే పద్మావతి

మునగాల జూలై 21 ప్రభాతవార్త



మండల పరిధిలోని కలకోవ చెందిన నిమ్మ మహాలక్ష్మి ఇటీవల నడిగూడెం కస్తూరి గాంధీ బాలికల పాఠశాలలో ఉరేసుకొని మృతి చెందడం తో కుటుంబ సభ్యుల ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం పరామర్శించారు. విద్యార్థిని క్షణికావేశంతో మృతి చెందటం బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులు బాధ నుండి కోలుకునేందుకు ఓదార్పు చెప్పారు. అనంతరం నిమ్మ మహా లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నల్లపాటి .శ్రీనివాస్, కొప్పుల జైపాల్ రెడ్డి, కొంపెల్లి వీరబాబు, గన్న. నరసింహారావు, సిపిఎం మండల కార్యదర్శి బుర్రి. శ్రీరాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వన్డే సైంటిస్ట్ గౌరవం దక్కించుకున్న మోడల్ స్కూల్ విద్యార్థులు



నడిగూడెం, జూలై 21, (ప్రభాతవార్త): మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థులకు వన్డే సైంటిస్ట్ గౌరవం దక్కింది. మన్కి బాత్ కార్యక్రమంలో భాగంగా సిఎస్ఐఆర్ కి చెందిన జాతీయస్థాయి 37 వ ల్యాబ్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిక పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో మోడల్ స్కూల్ నుండి విజయవంతంగా ముగ్గురు విద్యార్థులు ఉత్తీర్ణులై సి ఎస్ ఐ ఆర్, సీసీఎంబి హైదరాబాదు ల్యాబ్ సందర్శనకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి తెలిపారు. జిజ్ఞాస కార్యక్రమంలో భాగంగా సోమవారము విద్యార్థులు తనుశ్రీ, భసిరత్, నఫీసా, మనోజ్ రెడ్డి సి ఎస్ ఐ ఆర్ సి సి ఎం బి ల్యాబ్ ను సందర్శించి సైంటిస్టులు, డైరెక్టర్, స్కాలర్స్ తో ప్రత్యక్షంగా ఇంటరాక్షన్ అయ్యారు. హాండ్స్ ఆన్ ఎక్స్పరిమెంట్స్ కూడా చేశారు. క్యాంపస్ వాక్ నిర్వహించారు. సీసీఎంబి డైరెక్టర్ ప్రొఫెసర్ వినయ్ నందికూరి విద్యార్థుల ప్రతిభను పరీక్షించి అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి, ఇన్చార్జి శేఖర్, గైడ్ టీచర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు మృతి

నడిగూడెం, జూలై 21, (ప్రభాతవార్త): మండలంలోని రత్నవరం గ్రామ శివారులో పాము కాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై అజయ్ కుమార్ కథనం ప్రకారం సంఘటన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం ఇద్దూరు గ్రామానికి చెందిన నగేష్(26) రత్నవరం గ్రామ వెలువల వ్యవసాయ భూమిలో గొర్రెల మందను మేపుతూ కాపలాగా ఉన్నాడు. గొర్రెల మంద వద్ద పడుకోగా పాము కాటు వేయడంతో నగేష్ ను చికిత్స నిమిత్తము కోదాడ తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తము సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా సోమవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.



## నివాళులర్పించిన నాయకులు



నడిగూడెం, జూలై 21, (ప్రభాతవార్త): మండల పరిధిలోని బృందావన పురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పుట్టా రామాంజనేయులు (చిట్టయ్య) బాధాకరమని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు.సోమవారం చిట్టయ్య మృతదేహం పై పూలమాల లు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.గ్రామం లో కలివిడిగా ఉంటూ అందరినీ ఆప్యాయతగా పలకరిస్తూ పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే పార్టీ పట్టిష్టత కోసం గ్రామ అభివృద్ధి కోసం రైతులకు ఉపయోగపడే లిఫ్ట్ కోసం పోరాడేవారని అన్నారు.గ్రామం అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో సేవ చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మృతి బాధాకరమని వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ నడిగూడెం సింగిల్ విండో మాజీ చైర్మన్ పుట్టా రమేష్ టిడిపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు పుట్టా చంద్రయ్య మండవ అంతయ్య కాసాని కిషోర్ బొడ్డు గోవర్ధన్ పుట్టా ప్రవీణ్ పుట్టా వెంకన్న మండవ నరేష్ బెల్లంకొండ నవీన్ బెల్లంకొండ జనార్ధన్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు మాజీ సర్పంచ్ హనుమయ్య పుట్టా వీరబాబు , చేతన్య శ్రీను నివాళులర్పించారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

*భువనగిరి, జులై 21 ప్రభాతవార్త*

:ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థినిలు ఉపయోగించుకుంటూ మంచిగా చదువుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ ఎం .భాస్కరరావు అన్నారు.సోమవారం భువనగిరి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ( కేజీబీవీ) స్కూల్ ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థినీనులతో మాట్లాడుతూ... మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఏఎన్ఎం రావడం లేదని తెలుసుకొని వెంటనే డీఈఓ తో ఫోన్లో మాట్లాడి కొత్తవారిని తీసుకోవాలన్నారు.పాఠశాలలో విద్యార్థినిలు ఇబ్బంది లేకుండా ప్రతిరోజు స్కూల్ కి ఒక వాటర్ ట్యాంక్ పంపించవలసిందిగా సంబంధిత అధికారులకు తెలిపారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాల దుస్తువులు అందరికీ వచ్చాయా లేదా అని అడిగి



తెలుసుకున్నారు.పాఠశాలలో సరిపోను టీచర్స్ ఉన్నారా లేరా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకుంటూ స్నేహ పూర్వకంగా అందరూ కలసి ఉండి మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# చేనేతకు చేయూత షరతులు లేకుండా అమలు చెయ్యాలి

*ఆత్మకూరు(ఎం), జూలై 21 ప్రభాతవార్త:*

చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా మగ్గంనేస్తూ జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి ఏలాంటి షరతులు లేకుండా అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి చేయూత షరతులు లేకుండా అమలు చెయ్యాలి చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తరువాత అత్యంత ప్రాదాన్యత కలిగిన చేనేత పరిశ్రమ, పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్వీర్యం అవుతుందని విమర్శించ్చారు. చేనేత కార్మికులు నేసిన బట్టల నైపుణ్యాన్ని, ప్రతిభను దేశ, విదేశీయులు కొనియాడుతున్నా, వారి జీవన స్థితిగతులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.



చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కార్మికులకు పని కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా, చేనేత రుణమాఫి, ఏలాంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేసి, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రచ్చ గోవర్ధన్, వంగరి బుచ్చిరాములు, రచ్చ రమేష్, గుర్రం నర్సింహా, ఎలగందుల శ్రీనివాస్, నల్ల నర్సయ్య, దయానందం తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయికి నీళ్లు పోసి వర్షాల కోసం పూజలు

*ఆత్మకూరు(ఎం), జూలై 21 ప్రభాతవార్త:*

వరుణదేవుడు కరుణించి వర్షాలు కురిపించి పంటలు కాపాడాలని కోరుతూ మండల కేంద్రంలోని పారుపల్లి గ్రామానికి చెందిన మహిళలు సోమవారం బతుకమ్మ ఆడారు. వానకాలం మొదలయ్య వర్షాలు పడకపోవడంతో విత్తనాలు నాటిన రైతులు వర్షం కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. వరుణుడు కరుణించి వర్షాలు కురవాలని కోరుతూ వాన దేవుడు పై బతుకమ్మ పాట పాడుతూ ఆడారు. అనంతరం గ్రామంలోని ఆడపడుచులు బిందెలతో బొడ్రాయి కి నీళ్లు పోసి పూజలు చేశారు. వానదేవుడు కరుణించి ఇప్పటికైనా వర్షాలు కురిస్తే తాము వేసిన విత్తనాలు మొలకెత్తుతాయన ఆశతో మహిళలు బతుకమ్మ ఆడినట్లు పేర్కొన్నారు.



అమ్మవారి చల్లని దీవెనలతో వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని, పిల్లాపాపలతో అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఆహార భద్రత కార్డులు అందిస్తాం

*భువనగిరి రూరల్ జులై 21 ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణ కేంద్రంలోని ఏఆర్ గార్డెన్స్ లో సోమవారం పట్టణ, మండలానికి చెందిన నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా స్థానిక శాసనసభ్యులు కుంభమనిల్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల కలెక్టర్ భాస్కరరావు లు హాజరై లబ్దిదారులకు ఆహార భద్రత కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని హామీ ఇచ్చారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆహార భద్రత కార్డు ఉన్నవారు సన్న బియ్యం తో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ఎన్నో పథకాలకు అర్హులవుతారని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ఇండ్లు ఇవ్వలేకపోయారని, ప్రజా



పాలన ద్వారా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఫ్రీ కరెంటు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎన్నికలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు ఎన్ని చెప్పినా అభివృద్ధి కార్యక్రమాల వైపు ప్రజలు తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆఫీస్ చిస్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.


## మహేష్ కు ఆర్థిక సహాయం చేసిన గ్రామస్తులు

*.నూతనకల్.. జూలై 21 ప్రభాతవార్త..*

తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా ఉన్న మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన గునగంటి మహేష్ కు గ్రామస్తులు అండగా నిలిచారు. ( తల్లితండ్రులను కోల్పోయి ఒంటరిగా మారిన మహేష్ కు తాము అండగా ఉంటామని గ్రామస్తులు ఆర్థికంగా చేయూత అందించారు.అదే గ్రామానికి చెందిన బెస్ట్ ఫ్రెండ్స్ తరుపున 12000 రూపాయలు అందజేసి మహేష్ కు ధైర్యంగా ఉండాలని చెప్పారు.గ్రామంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి అండగా నిలుస్తున్న బెస్ట్ ఫ్రెండ్స్ కి పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిక్కి రమేష్, వెంకన్న,తొట్ల సుధాకర్, దయాకర్,పులుసు మహేష్, సుధాకర్,నామాల శ్రీధర్,శ్రీకాంత్, బిక్కి ప్రవీణ్,మల్లేష్,చీమల అంజయ్య, సామ శ్యా గుండాగాని రమేష్, తొట్ల అనిల్,కారిపోతుల వెంకటనారాయణ,బిక్కి పరమేష్, రమేష్ (టీచర్) తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి



వార్త

# ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

*భువనగిరి రూరల్ జూలై 21 ప్రభాతవార్త*

: ప్రజా సమస్యలు పరిష్కరించడమే మా ప్రధమ లక్ష్యమని తక్షణ సమస్యలపై జిల్లా వ్యాప్త కార్యాచరణ రూపొందిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల కార్యాచరణ పై ఈనెల 29న చౌటుప్పల్ లోని యం.ఎస్



ఫంక్షన్ హాల్లో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని మండలాల నాయకులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో గ్రామాల అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిన్నదని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు.అధికారం ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడడమే తమ లక్ష్యమని అన్నారు.ప్రజల మధ్య పనిచేసే సీపీఎం ను గెలిపించడం ద్వారానే గ్రామాలఅభివృద్ధి సాధ్యమవుతుందని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు దుకు సీపీఎం శ్రేణులు సన్నద్ధం కావాలని ఈనెల 29జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.

# మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

*భువనగిరి రూరల్ జూలై 21 ప్రభాతవార్త*




:సంగారెడ్డి జిల్లా పాశం మైలారంలో నీ సిగాచి ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం నష్ట పరిహారం తో పాటు ,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఐటి యు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “సిగాచి ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం తరుపున ఒక్కరికి కోటి రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలని,ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఒక్కొక్కరికి 50 లక్షల చొప్పున చెల్లించి వారు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం మెరుగైన వైద్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శించారు.ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ ల రెగ్యులర్ చెకప్ నిర్వహించి కార్మిక చట్టాలను ఉల్లంఘించిన యాజమాన్యాలను కఠినంగా శిక్షించాలని, కార్మికుల, ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, గొరిగే సోములు , సిలివేరు రమాకుమారి,జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ , తుర్కపల్లి సురేందర్,సుబ్బురు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ ఎంపిటిసి



మర్రిగూడ,21జూలై,ప్రభాతవార్త:

వైద్య వృత్తి ఒకవైపు,రాజకీయం మరోవైపు వెరసి పేదవాడికి మరో పేదకుంటుంబ వ్యక్తి చేస్తున్న సహాయానికి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మర్రిగూడ మండలం మేటి చందాపురం గ్రామానికి చెందిన యాదయ్య గత నాలుగు సంవత్సరాలుగా హైడ్రోసెల్ వ్యాధితో మంచానికి పరిమితమయ్యాడు.నామాపురం మాజి ఎంపిటిసి ఊరిపక్క సరితా నాగేష్ బాధితుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి,హైద్రాబాద్‌లో పూర్తిగా ఆపరేషన్ ఉచితంగా తన సొంత ఖర్చులతో చేయించి సంపూర్ణ ఆరోగ్యంతో యాదయ్యను.అతని కుటుంబ సభ్యులను సొంత గ్రామానికి పంపించారు.కుటుంబ పెద్దను ఆదుకొని ఆరోగ్యవంతునిగా చేసిన మాజీ ఎంపిటిసి సరిత నాగేష్‌ను గ్రామస్తులు,బాధిత కుటుంబ సభ్యులు,మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## తేరట్ పల్లిలో కొత్తగా నిర్మించిన బ్రిడ్జికి పగుళ్లు- ప్రజల్లో ఆందోళన

గట్టుప్పల్ ప్రభాతవార్త జూలై 21:

గట్టుప్పల్ నుండిచండూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో తేరట్ పల్లి గ్రామ



శివారులో ఇటీవల నిర్మించిన కొత్త బ్రిడ్జిలో పగుళ్లు ఏర్పడడం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి (ళి!!తీ) విభాగం ద్వారా 40 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ఈ బ్రిడ్జి ఇంకా పూర్తిగా వినియోగానికి రాకముందే నిర్మాణ లోపాలు బయటపడడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.“ ఇప్పుడు వర్షాలువస్తున్నాయి. బ్రిడ్జి ఎలా నిలబడుతుందో తెలియదు. ఇది ప్రమాదానికి దారితీయొచ్చు“ అంటూ గ్రామస్థులు తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణ నాణ్యతపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఈ స్థితిలో ప్రయాణించడం సురక్షి తం కాదని భావించిన కొంతమంది వాహనదారులు మళ్లీ పాత మార్గాలను ఆశ్రయిస్తున్నారు.ప్రజలు డిపార్ట్‌మెంట్‌పై సకాలంలో విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



అదేవిధంగా, తక్షణమే పగుళ్లను సరిచేసి భవిష్యత్‌లో ఇలాంటి లోపాలు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వేధింపులకు గురై ఆత్మహత్య

చింతపల్లి,21జూలై,ప్రభాతవార్త:



వేధింపులకు గురై ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలపరిధిలోని బద్దవారిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది.చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం వింజమూరు గ్రామపంచాయతీ పరిధి బద్దవారిగూడెం గ్రామంలో కడారి చంద్రయ్య వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు.చంద్రయ్య కుటుంబానికి మరోవ్యక్తి కుటుంబానికి గత కొంతకాలంగా పొలం పంచాయతీ జరుగుతుండగా,ఆ వ్యక్తి అనే మాటలకు మనస్థాపంచెంది చంద్రయ్య(55)తన వ్యవసాయ పొలంవద్ద ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు మృతునిభార్య కడారి ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతునికి ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## గీత కార్మికసంఘం నూతన కమిటీ ఎన్నిక

గట్టుప్పల్,21జూలై,ప్రభాతవార్త:





గట్టుప్పల్ మండల గీత కార్మిక సంఘం నూతన కమిటీని తాజాగా సోమవారం ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా పెదగాని నరసింహ,ప్రధాన కార్యదర్శిగా పర్సగోని యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిదంగా మరో 8మంది సభ్యులతో మండల కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న తెలిపారు.కార్మిక హక్కుల కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.స్థానిక గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వానికి వినిపిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గీత కార్మిక నాయకులు మాదగాని రామస్వామి,పర్సగోని రాములు,జనగాం భిక్షం,లింగంపల్లి నరసింహ,యాదయ్య,పెట్టుగల జంగయ్య,అంజయ్య,దొంగని లింగస్వామి,వనం కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ సంజీవరెడ్డికి ఘన సన్మానం



గట్టుప్పల్,21జూలై,ప్రభాతవార్త:

గట్టుప్పల్ మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం.సంజీవరెడ్డిని స్థానిక నేతలు సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సంజీవరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజల సహకారం అవసరమని అన్నారు.ఎలాంటి బెల్టు షాపులు నడపకూడదని,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినవారిపై చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.పలువురు ప్రజా ప్రతినిధులు,యువ నాయకులు పాల్గొని ఎస్ఐకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్,రావుల పర్వతాలు,గట్టుప్పల మండల కాంగ్రెస్ సేవాదళం అధ్యక్షుడు డా.కంచుకట్ల సుభాష్,ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డా.సుభాష్,మైనార్టీ యువనాయకుడు ఎండి అబ్బాస్,మాధగాని గోపాల్,మహేశ్వరం సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ఎథిక్స్ కమిటీ జిల్లా కన్వీనర్ గా పోతరాజు

మంథని ప్రభాతవార్త

తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే ఐజేయూ) పెద్దపల్లి జిల్లా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా మంథని కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పోతరాజు సమ్మయ్యను నియమిస్తూ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు మల్లావర్జుల వంశీ, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ కుమార్ లు సోమవారం ప్రకటించారు. జిల్లా కోకన్వీనర్లుగా కేఎస్ వాసు, సిపెల్లి రాజేశం, మేకల మల్లేశం పందిళ్ల శాంసుందర్ లను నియమించారు. సమ్మయ్య మాట్లాడుతూ.. జర్నలిజాన్ని, జిల్లా యూనియన్ ను బలోపేతం చేయడంతో పాటు సభ్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం జిల్లా, రాష్ట్ర నాయకత్వంతో కలిసి కృషి చేస్తామన్నారు. యూనియన్ లో తన కృషిని గుర్తించి జిల్లా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా నియమించినందుకు ఐజేయు ఈసీ మెంబర్ నగునూరి శేఖర్‌సహా పలువురికి కృతజ్ఞత తెలిపారు.




## ఎమ్మెల్యే సహకారంతో నీటి సమస్య పరిష్కారం



చండూరు రూరల్,21జూలై,ప్రభాతవార్త:

మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం సమీక్ష సమావేశాలు నిర్వహించి ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారు.ఇందులో భాగంగా నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి,అధికారులు గ్రామ,మండల కాంగ్రెస్‌నాయకులద్వారా సమస్యను తెలుసుకుని పరిష్కారదిశగా ముందుకు వెళుతున్నారు.ఈ క్రమంలో మండలంలోని కస్తాల గ్రామంలో నీటిపరిష్కారంకోసం గ్రామ కాంగ్రెస్ నాయకులు,ప్రజల సహకారంతో బోరు వేయించి నీటిసమస్యను తీర్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## గౌడసంఘం నూతన అధ్యక్షునిగా బోడ లవకుమార్‌గౌడ్



చండూరు,21జూలై,ప్రభాతవార్త:

చండూరు మున్సిపల్ గౌడసంఘం నూతన అధ్యక్షునిగా బోడ లవకుమార్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయందగ్గర గౌడ కులపెద్దల సమక్షంలో ఆయన



ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం గౌడ సంఘం యువత,పెద్దలు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించి,సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు లవకుమార్ మాట్లాడుతూ గౌడ కులస్తులందరినీ ఐక్యం చేసి ఒకటిగా నడిపిస్తానని,గౌడ కులస్తుల సమస్యలు తీర్చేందుకు తనవంతు కృషి చేస్తానని,గౌడ కులస్తుల,గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని,ప్రమాదవశాత్తు తాడిచెట్టుపైనుండి జారిపడితే ప్రభుత్వం నుండి వచ్చే సహాయం గీత కార్మికులకు తక్షణమే అందేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కులపెద్దలు బోయపెల్లి రోశయ్యగౌడ్,చనగాని పెంటయ్యగౌడ్,బోడ రామలింగయ్యగౌడ్,నకిరేకంటి భిక్షమయ్యగౌడ్,తందారి యాదయ్యగౌడ్,గౌరవాధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్‌గౌడ్,మొగుదాల వెంకన్నగౌడ్,శేఖర్‌గౌడ్,రాజు గౌడ్,కొత్త గంగాధర్‌గౌడ్,నల్ల సత్యనారాయణగౌడ్,మాధగోని ఆంజనేయులుగౌడ్,వంశిగౌడ్,శేఖర్ గౌడ్,రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తెవ్యకాసం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలి

రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి

**చిట్యాల రూరల్, జూలై 21, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (తెవ్యకాసం) రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కూలీలకు పిలుపునిచ్చారు. ఈ నెల 23, 24 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఈ సమావేశాలు జరగనున్నాయని వెల్లడించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా అమలులోకి వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నీరుగారుస్తోందని విమర్శించారు. ఈ పథకంలో పనిచేసే కూలీల ఫోటోలు రెండుసార్లు తీసి ఆన్లైన్లో పంపితేనే జీతాలు విడుదల చేస్తామన్న విధానం దారుణమన్నారు. పల్లెల్లో నెట్‌వర్క్ సదుపాయాలు సరిగా లేని పరిస్థితుల్లో ఇది కూలీలను వేధించే చర్యగా పేర్కొన్నారు. పని చేసిన వారికి వారం వారం వేతనం చెల్లించాలన్న చట్టాన్ని బలహీనపరుస్తూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కోత విధిస్తూ కొత్త జీవోలు తీసుకురావడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని 71 కేంద్రాల్లో లక్ష మందికిపైగా పేదలు గుడిసెల్లో నివసిస్తున్నారని, వారికి



స్థలాలు కేటాయించి ఇళ్ల మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపర్చాలని, రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని సూచించారు. పెరుగుతున్న ధరల నేపథ్యంలో వ్యవసాయ కూలీలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి రోజుకి రూ.800కుపైగా కూలి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 1936లో ఏర్పడిన ఈకార్మిక సంఘం గ్రామీణ శ్రామికుల శోషణకు వ్యతి రేకంగా ఎన్నో పోరాటాలు చేసి, వేలాది ఎకరాల భూమిని, భూమిలేని పేదలకు పంచిందని, ఇళ్లు, ఇంటి స్థలాలు, సంక్షేమ పథకాల అమలులో కూడా నిరంతరం పోరాడుతుందని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న కార్పొరేట్ వ్యవ సాయం, యాంత్రీకరణ విధానాలతో వ్యవసాయ రంగం దెబ్బతినిపోతోందని, ఉపాధి అవకాశాలు తగ్గి కూలీలు పట్టణాలకు వలస వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధి హామీ చట్టాన్ని క్షీణింప జేస్తూ, బడ్జెట్ నిధులను తగ్గిస్తూ, కొత్త జీవోలు జారీ చేస్తోందని ఆరోపించారు. దీనివల్ల పేదలకు ఆదాయం, ఆహార భద్రత అస్తవ్యస్తమవుతోందన్నారు. ఈ నేపథ్యంలో భూమి, కూలీ, విద్య, వైద్యం, ఉపాధి సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొం దించేందుకు బీబీనగర్‌లో సమావేశాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఈసమావేశాలకు నాయకులు, రైతులు ప్రతి ఒక్కరు సకాలంలో హాజరుకావాలని సోమవారం ఆయన ఓ ప్రకటనలో కోరారు.

# బంకచర్ల జల దోపిడీని అడ్డుకోవాలని బి ఆర్ ఎస్ వి

నార్కట్పల్లి ప్రభాతవార్త జూలై 21



నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమంగా గోదావరి జలాలను బనకచర్ల కు తరలించుకు పోతున్న విషయాన్ని విద్యార్థులకు బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్ కరపత్రలు పంపిని చేసి విద్యార్థులను చైతన్య పరిచారు..ఈ సందర్భంగా బొమ్మర బోయినా నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు, రేవంతుల చీకటి ఒప్పందా లకు చరమగీతం పాడే విధంగా గోదావరిలో తెలంగాణ నీటి హక్కులను కాపాడుకోవాలంటే విద్యార్థులు అందరూ చైతన్యం అయి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మరో మహత్తర పోరా టానికి సిద్ధం అవ్వాలని విద్యార్థులకు పిలుపుని ఇచ్చారు..ఈ కార్య క్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి గాదె శివ కుమార్, ఎం జి యు నాయకులు వాడేపల్లి నవీన్, విజయకుమార్, హర్షిత్,మహేష్, రవీందర్, సుదీర్,శంకర్,స్వప్న, స్వాతి,రాధిక,దివ్య, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమం రోడ్డును తొలగివేత..

నార్కట్పల్లి ప్రభాతవార్త జూలై 21



నార్కెట్పల్లి మండలంలోని ఏపీ లింగోటం మరియు ఎం మేడవెల్లి గ్రామంలో గల పెద్ద చెరువులో స్పెక్ట్రా వెంచర్ లో మధ్యలో గల ప్రభుత్వ భూమి అయినా సర్వేనెంబర్ 122 లో ఏం మేడవెల్లి గ్రామంలో ఆక్రమానికి గురి అయిన రోడ్డును తొలగించడం జరిగినది. ఇట్టి పెద్ద చెరువులో ఎఫ్ టి ఎల్ పరిధిలో గల ఎంక్రోచ్మెంట్స్ ని కూడా తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలోపాల్గొన్న అధికారులు వై అశోక్ రెడ్డి ఆర్డీవో, పిచ్చయ్య డి. ఈ , ఎల్ ఎల్ వెంకటేశ్వర్ రావ్ తహసిల్దార్, తరుణ్ ఆర్ ఐ, శ్రీనివాస్ సర్వేయర్, నవీన్, రమ, ప్రియా, రాజశేఖర్ ఏ ఈ ఈ ఎస్. యాదగిరి ఏఎస్ఐ. పాల్గొన్నారు.

# మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన యుగంధర్ రెడ్డి కి ఘన సన్మానం...

నార్కట్పల్లి ప్రభాతవార్త జూలై 21

నార్కెట్పల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం అధ్యక్షులుగా సామ యుగంధర్ రెడ్డి. కమిటీ సభ్యులు. మూడోసారి ఎన్నికైన. సందర్భంగా నార్కట్పల్లి మాజీ జడ్పిటిసి. దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఘనంగా సన్మానించారు. నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు.



ఉపాధ్యక్షులు సామ శ్రీనివాస్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి పోలా గోని నరేష్. సహాయక కార్యదర్శి ఏకూరి చిరంజీవి. కోశాధికారి పైళ్ల నర్సి రెడ్డి. కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సత్తయ్య. మాట్లాడుతూ. యువత ప్రభుత్వం ఉద్యోగాలపై ఆధారపడకుండా సొంతంగా లారీలు కొని వ్యాపారం చేయడం లారీలు నడపడం ఎంతో అభివృద్ధి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో లారీల యజమానులు డ్రైవర్లు. నార్కెట్పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడబోయిన రాంబాబు యాదవ్. జక్కలి సతీష్. ముక్కెర మహేష్ కుమార్. మేడ బోయిన సాయికుమార్. కొమ్మనబోయిన రాజు యాదవ్. దూదిమెట్ల వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడమాసం గోరింటాకు వేడుక

చిట్యాల, జూలై 21, ప్రభాతవార్త



ఆషాడ మాసం పురస్కరించుకొని స్థానిక కనకదుర్గ దేవాలయంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలను నిర్వహించారు. యువతులు, మహిళలు గోరింటాకును అలంకరించుకున్నారు. ఈ కార్య క్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బలి శివశంకర్ రెడ్డి, జగిని బిక్షం రెడ్డి, సోమిరెడ్డి శంకర్రెడ్డి, చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.




# లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320ఇ 2024 2025 సంవత్సరంలకు ప్రజ్ఞ ఆన్యువల్ డిస్టిక్ట్ అవార్డ్స్ కార్యక్రమం



**ప్రభాతవార్త నకిరేకల్ జూలై 21** నల్లగొండలోని దేవరకొండ రోడ్డులో గల డీఎల్ ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ వారికి చాలా బహుమతులు వచ్చాయి,ఏదానిలో డాక్టర్ పి ఎంజెఎఫ్ వై మోహన్ రెడ్డి లీడ్ డోనార్ అవార్డు, ప్రోగ్రెసివ్ మెల్విన్ జోన్స్ ఫెలో అవార్డు ఎల్ సి. ఐ.ఎఫ్ సపోర్టింగ్ క్లబ్ అవార్డు రావడం జరిగింది. లయన్ డాక్టర్ మోహన్ రెడ్డి యానాల ఫోర్టీన్ డైమండ్ గా నమోదయ్యారు. 320 ని జిల్లాలో ఇంత ఎక్కువ ఎం.జె. ఎఫ్ సపోర్ట్ చేసిన వాళ్లు మరెవరూ లేరు.ఈ సంవత్సరమ లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ కుబెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు లయన్ బి ప్రకాష్ రావు , బెస్ట్ సెక్రెటరీ అవార్డు లయన్ వి. సూర్యచందర్ రావు, బెస్ట్ ట్రెజరర్ అవార్డు లయన్ శివకోటిఆంజనేయులు గుప్తాకి ఇవ్వడం జరిగింది, సర్వీస్ అవార్డ్స్ లో ఈ సంవత్సరము విజన్ అవార్డు, ఎన్విరాన్మెంట్ అవార్డు , చైల్డ్ హుడ్ క్యాన్సర్ అవార్డు, హంగర్ రిలీఫ్ అవార్డు, డయాబెటిస్ అవేర్ నెస్ అవార్డు,యూత్ అవార్డు , ఎల్ సి.ఐ ఎఫ్ సపోర్టింగ్ క్లబ్ అవార్డు ,హౌమెనీట్రెన్స్ అవార్డ్స్ ,కమిటెడ్ క్లబ్ అవార్డు రావడం జరిగింది. ఇవన్నీ కూడా ఈ అవార్డ్స్ రావటానికి సహకరించిన. లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ మిత్రులందరికీ ధన్య వాదములు, తెలుపుతున్నామని క్లబ్ అధ్యక్షులు బి ప్రకాష్ రావు కార్యదర్శి ఎన్. సూర్యచంద్రరావు, కోశాధికారి శివకోటి ఆంజనేయులు గుప్తా అన్నారు.

# హైస్కూల్ కు పూర్వ విద్యార్థుల వితరణ

ఎల్ఈడి టీవీ కొరకు రూ.30వేల అందజేత



**కట్టంగూర్, జూలై 21, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 199094 బ్యాచ్ పూర్వ ప్రధానోపాధ్యా యులు, విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలపై మమకారంతో రూ.30వేలను అందజేసి తమ వితరణను చాటుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి అంబటి అంజయ్య తమ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల కొరకు డిజిటల్ టీవీ అవసరం ఉందని కోరడంతో వెంటనే స్పందించిన పూర్వ విద్యార్థి మోరోజు వీరభోజాచారి రూ 10 వేలను అందజేయగా, మరో విద్యార్థి గుండాల రాంబాబు రూ.10వేల నగదును అందజేశారు. అదేవిధంగా పూర్వ ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ దోకూరి శ్రీనివాస్ రెడ్డి రూ.10వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన రిటైర్డ్ హెడ్మాస్టర్ దోకూరి శ్రీనివాస్ రెడ్డి, మోరోజు వీరభోజాచారి, గుండాల రాంబాబులకు ప్రధానోపాధ్యా యులు అంబటి అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదం అన్నారెడ్డి గూడెంలో ఘటన

**చెట్లు కొడుతుండగా బండిపై వెళ్తున్న వారిపై విరిగిపడ్డ కరెంటు స్తంభం**

**రెండు రోజులైనా స్పందించని విద్యుత్ అధికారులు**

**విద్యుత్ అధికారుల నిరక్ష్యల్ల పై.. ఆగ్రహం వ్యక్తం చేసిన కంచర్ల**



**నల్గొండ రూరల్ జూలై 21, ప్రభాతవార్త:** నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నిన్న ప్రమాదంలో గాయపడ్డ నల్గొండ మండలం అన్నారెడ్డి గూడెం గ్రామం శాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని వారు చికిత్స పొందుతున్న నల్గొండ పట్టణంలోని ఐకాన్ హాస్పిటల్ లో పరామర్శించారు. వారు ప్రమాద వివరాలు తెలియచేస్తూ.. తాను తన భార్య మంజుల కుమారుడు హర్షవర్ధన్ తో కలిసి పొలానికి బండిమీద నిన్న ఉదయం 10:30 ప్రాంతంలో బయలుదేరి వెళుతుండగా అన్నారెడ్డి గూడెం గ్రామ శివారులో విద్యుత్ అధికారులు చెట్లు కొట్టుతున్నారు. అందులో ఒక చెట్టు విద్యుత్ స్తంభంపై విరిగిపడి అదే దారిలో ప్రయాణిస్తున్న తమపై పడిందని అదృష్టవశాత్తు తాను తన భార్య స్వల్ప గాయాలతో బయట పడ్డామని తమ కుమారునికి తలకు బలమైన తీవ్ర గాయాలయ్యాయని తాము వెంటనే ఐకాన్ ఆస్పత్రికి తరలించామని తెలియచేసారు. కానీ ఇంతవరకు విద్యుత్ సంస్థకు చెందిన అధికారులు ఎవరూ తమ పరామర్శించ లేదని కంచర్లకు తెలియజేశారు. దీంతో వెంటనే స్పందించిన కంచర్ల భూపాల్ రెడ్డి విద్యుత్ ఉన్నతాధికారులతో ఫోన్లో సంభాషించి విద్యుత్ అధికారుల నిరక్ష్య పట్ల తన తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. కనీస మానవత్వం లేకుండా తమ నిరక్ష్యల్ల వల్ల తీవ్ర గాయాల బాధతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాలుని పరామర్శించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్ అధికారులు బాధితులను పరామర్శించి వారి చికిత్స అయ్యే ఖర్చులు భరించి వారికి విద్యుత్ సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అదేవిధంగా హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ ఎంపీపీ నారబోయిన బిక్షం, మాజీ సర్పంచ్ రాము, బీరం గోపాల్ రెడ్డి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుత్తా మంజుల మాధవ రెడ్డి**



**కట్టంగూర్, జూలై 21, ప్రభాతవార్త,** రైతులు బహిరంగ మార్కెట్ లో ఎరువులను అధిక ధరలకు విక్రయించకుండా పీఏసీఎస్ సొసైటీ లో ప్రభుత్వం సబ్సిడీ పై అందించే ఎరువులను సన్న, చిన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి అన్నారు. కట్టంగూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) సొసైటీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల గోదాంను ఆమె స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు, సొసైటీ అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గుత్తా మంజుల మాట్లాడుతూ. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కట్టంగూర్ పిఏసిఎస్ సొసైటీ గోదాం లో రైతులకు అన్ని రకాల ఎరువులు సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువులు అవసరమైన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జీరాక్స్ పత్రాలను తమ వెంట సొసైటీ గోదాం వద్దకు తీసుకవచ్చి ఎరువులను తీసుకెళ్లాలని ఆమె సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచి కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహయాదవ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, పిఏసిఎస్ పర్సన్ ఇంఛార్జి డి.నాగేశ్వర రావు, మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, పిఏసిఎస్ కార్యదర్శి బండ మల్లారెడ్డి, స్టాఫ్ అసిస్టెంట్ చెరుకు చంద్రయ్య, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు గద్దపాటి దానయ్య, గట్టిగార్ల సత్తయ్య, మర్రి రాజరత్నం, ఐతగోని నర్సింహ్మా, మిట్టపల్లి శివ, బుచ్చాల వెంకన్న, ముక్కాముల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, బొడ్డుపల్లి సైదులు, మేడి విజయ్ కుమార్, పిఏసిఎస్ సిబ్బంది కారింగు సైదులు, కానుగు సైదమ్మ, దేవరం సరోజన, చెరుకు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# ఉమ్మడి నల్లగొండ జిల్లా కవితల పోటీలలో విజేతలకు సత్కారాలు

*నల్గొండ టౌన్ జూలై 21 ప్రభాతవార్త:*



తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య మేళ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన యువ కవి సమ్మేళనంలో పాల్గొన్న డిగ్రీ పీజీ విద్యార్థులు వివిధ సామాజిక అంశాలపై కవితా పఠనం చేశారు.వారి కవితలలో ఉత్తమ కవితలను ఎంపిక జేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులను ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, కవి రచయిత మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి , తేజస్విని సాహితీ సంస్థ అధ్యక్షులు పెందోట సోము గార్లచే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని విద్యార్థులకు నగదు బహుమతితో పాటు జ్ఞాపిక, శ్రీశ్రీ మహాప్రస్థానం పుస్తకం, శాలువాతో సత్కరించడం జరిగింది.ప్రథమ బహుమతి:ఎరుకల శ్రావణి ద్వితీయ బహుమతి : మారెపల్లి శివనందిని తృతీయ బహుమతి: చాట్ల నవీన్ కన్సోలేషన్ బహుమతులు : చాకలి శివ కుమార్ గుండాల ప్రసాద్ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహమ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి,బూర్గు గోపికృష్ణ, జిల్లా కోశాధికారి టి.ఉప్పలయ్య, సహాయ కార్యదర్శులు పుప్పాల మట్టయ్య బండారు శంకర్, పగిడిపాటి నరసింహ, కార్యవర్గ సభ్యులు గేర నరసింహ, వేముల సైదులు, భీష్మాచార్యులు, డా. సాగర్ల సత్తయ్య, దాసరి ప్రభాకర్, శ్రీరాములు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు వేదన రాకుండా... చట్టాలు అండగా!

## పోషణ, సంరక్షణకు చట్టబద్ధహక్కులు






**చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త:** తల్లిదండ్రులను అశ్రద్ధపరిచే సంస్కృతి పెరుగుతున్న ప్రస్తుత యుగంలో వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులను నిరక్ష్యల్ల చేయడం నేరం అనే విషయాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వాలు చట్టబద్ధ చర్యలు తీసుకుంటున్నాయి. వయోవృద్ధుల రక్షణకు భారత ప్రభుత్వం శ్రద్ధ వహిస్తూ, వారికి అవసరమైన హక్కులను చట్టపరంగా కల్పించింది. కుటుంబ సభ్యులు తల్లిదండ్రులను పోషించకపోతే కఠిన చర్యలు తీసుకునే విధంగా ఇప్పటికే పలు చట్టాలు అమల్లో ఉన్నాయి.

### చట్టాల రూపంలో వృద్ధులకు న్యాయం..

- 1956లో రూపొందించిన చట్టం ప్రకారం, రక్త సంబంధీకులు వృద్ధులను తప్పనిసరిగా పోషించాలి.
- 1999లో అమలైన "నేషనల్ పాలసీ ఆన్ ఓల్డర్ పర్సన్స్" ప్రకారం కొడుకులు, కూతుర్లు, మనవలు, మనవరాళ్లు ఇలా రక్త సంబంధీకులు వృద్ధుల సంరక్షణ బాధ్యత తీసుకోవాలి.
- 2007లో ప్రవేశపెట్టిన వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం ద్వారా 33 సెక్షన్లతో కూడిన నిబంధనల్ని రూపొందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ చట్టాన్ని 2011లో అమలుచేసింది.

### వృద్ధులకు చట్టపరంగా కల్పించిన హక్కులు ఇవే..

- తల్లిదండ్రుల పోషణ బాధ్యత వారసులదే.
- పిల్లలు బాధ్యత తీసుకోకపోతే తల్లిదండ్రులు ఆర్డీవో, కలెక్టర్, అప్పీల్ కమిటీల వద్ద ఫిర్యాదు చేయొచ్చు. ఆ ఫిర్యాదుల్ని 60 రోజుల్లో పరిష్కరించాలి.
- పోషణకు నిరాకరించిన వారసులు రూ.10వేలు వరకు భృతి చెల్లించాల్సి ఉంటుంది.
- ట్రిబ్యునల్ తీర్పును పట్టించుకోని వారసులకు జరిమానాలు, జైలుశిక్షలు విధిస్తారు.
- వృద్ధులు రాసిచ్చిన ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు కూడా చట్టం కల్పించింది.

### ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఇలా...

- ఆస్పత్రుల్లో వృద్ధుల కోసం ప్రత్యేక వార్డులు, క్యూలైన్లు, మరిన్ని వసతులు కల్పించాలి.
- ఉచిత వైద్య పరీక్షలు, ఔషధాలు అందించాలి.

వృద్ధుల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం పోలీసులు, అధికార యంత్రాంగం చట్టపరంగా స్పందించాలి.

- రోడ్లపై ఉన్న అనాథ వృద్ధులను వృద్ధాశ్రమాల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు అవసరం.

### మానవత్వమే ముందు – ఆ తర్వాతే చట్టం

తల్లిదండ్రులు దేవతలు కాదు, కానీ మనకు జీవితం ఇచ్చిన దేవత సమానులు. వారిని ప్రేమించడంలోను, ఆదరించడంలోను సంకోచించకూడదు. వారిని ఆదరించడం శ్రద్ధ కాదు – జవాబు దారితనంతో కూడిన బాధ్యత. మనకు చట్టం చెప్పకపోయినా మనసు చెప్పాలి. చెప్పకపోతే చట్టం కూడా చెబుతుంది.. శిక్షిస్తుంది అని గమనించాలి. కానీ, ఇప్పటి పరిస్థితుల్లో చట్టమే వారికి ఆశ్రయమవుతోంది. వారి ఆశీర్వాదమే మన బంగారు భవిష్యత్తు. వారిని వదలొద్దు. చట్టాల్ని మనం కాకుండా, మనం చట్టంలా ఉండాలి అని గ్రహించాలి.

### వృద్ధుల సంక్షేమానికి కార్పొరేషన్ అవసరం

**- పానుగుల్ల అచ్చాలు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, చిట్యాల**



తెలంగాణ రాష్ట్రంలో 16 శాతానికి పైగా వృద్ధులున్నారు. వారి సంక్షేమానికి ప్రత్యేకంగా వయోవృద్ధుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఈ కార్పొరేషన్ ద్వారా వారికోసం ప్రత్యేక బడ్జెట్, నిధులను కేటాయించాలి. కేవలం చట్టాలు ఉండటం సరిపోదు. క్షేత్రస్థాయిలో చట్టాలు సక్రమంగా అమలుకావడం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు నిరక్ష్యల్ల చేస్తే వృద్ధుల హక్కులు మాటలకే పరిమితం అవుతాయి. అందువల్ల ప్రభుత్వం చొరవ తీసుకుని, చట్టాలను కఠినంగా అమలు అయ్యేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వృద్ధుల పట్ల మనసు కలిగి ఉన్న వ్యవస్థే నిజమైన ప్రజాస్వామ్యం.

# హామీలు అమలు చేయలేకనే స్థానిక సంస్థల ఎన్నికలలో జాప్యం

## బి ఆర్ ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త నరసింహారెడ్డి




*నేరేడుచర్ల జులై 21 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీలను అమలు చేయలేకనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం చేస్తుందని బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆరోపించారు, ఆయన సోమవారం నేరేడుచర్లలో బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేయలేకనే ఏదో ఒక సాకుతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసుకుంటూ వస్తుందని అన్నారు, సర్పంచుల పదవీకాలం పూర్తయి దాదాపు 18 నెలలు పూర్తయిందని ఎన్నికలు నిర్వహించకపోవడంతో 127690 గ్రామపంచాయతీలలో గత మార్చి వరకు 15వ ఆర్థిక సంఘం 1170 కోట్ల రూపాయల నిధులు విడుదల కాక మురిగిపోయినట్లు వెల్లడించారు, అంతేకాకుండా 16 వ ఆర్థిక సంఘం నియామకం జరిగి కూడా మూడు నెలలు పూర్తయిందని ఆనిధులు కూడా నిలిచిపోయినట్లు పేర్కొన్నారు, గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఆరోపించారు, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో అధికార పార్టీ నాయకులను హామీల అమలుపై నిలదీయాలని పిలుపునిచ్చారు, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల లో నీ 13 పథకాలు 100 రోజుల్లో అమలు చేస్తామని విస్మరించారని తెలిపారు, మహాలక్ష్మి ్మ, రైతు కూలీ, వరికి 500 రూపాయల బోనస్, నిరుద్యోగ భృతి, వికలాంగుల పెన్షన్ పెంపు, వృద్ధాప్య పెన్షన్ పెంపు, తదితరాల పథకాల పంపిణీ జాప్యంతో రాష్ట్రంలోని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు బకాయి పడ్డదని ఎద్దేవా చేశారు, ఈ పథకాల అమలు కాక ప్రజలు ఏ విధంగా నష్టపోయింది వాడవాడలా బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు, కెసిఆర్ రైతుబంధు పథకం నాట్లకు నాట్లకు మధ్యన పంపిణీ చేయగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు ఓట్లకు మధ్య పంపిణీ చేస్తుందని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42!! సీట్లు కేటాయిస్తామని ప్రకటించిందని బి ఆర్ఎస్ పార్టీ కూడా 42!! సీట్లు కేటాయిస్తుందని తెలిపారు, ప్రభుత్వం బీసీ సంక్షేమానికి ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రకటించి అమలు చేయలేదని, ఎంబీసీ కి ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి మంత్రిని నియమించి అభివృద్ధి చేస్తామని ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదు అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతికహక్కు లేదన్నారు, ఈ సమావేశంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు యల్లబోయిన లింగయ్య, చిత్తలూరు పెద్ద సైదులు, మాజీ సహకార సంఘం చైర్మన్ ఆనంతు శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్, చిట్యాల శీను, హుస్సేన్, సుదర్శన్, లకమల్ల రవీందర్, నారపరాజు రాము, భీమ్ శెట్టి శీను, మాతంగి శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# కరెంటు కోత దోమల- మోత సమాచారం లేకుండా విద్యుత్ నిలిపివేస్తున్న అధికారులు

## రాత్రి వేళల్లో జాగారం చేస్తున్న ప్రజలు

*అనంతగిరి జులై 21 ప్రభాత వార్త:*



మండల వ్యాప్తంగా వేళాపాళా లేకుండా కరెంట్ కోతలు విధించడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి ముగియడంతో వర్షాకాలంలోనైనా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉన్నదనుకున్న వినియోదారులకు మళ్లీ విద్యుత్ కోతలు మొదలయ్యాయి. ముఖ్యంగా అమీనాబాద్ ఫ్లీడర్ పై సమయం, సందర్భంగా లేకుండా కొన్ని రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయంతోపాటు అనధికారికంగా కోతలు విధిస్తూన్నారు. చిన్నపాటి వర్షం పడితే గంటల తరబడి విద్యుత్ అంతరాయం ఏర్పడుతోంది. ముందస్తు సమాచారం ఇవ్వకుండా గృహ అవసరాలకు ఎడాపెడా కోతలు విధిస్తున్న విద్యుత్ అధికారులపై ప్రజలు మండిపడు తున్నారు. ప్రతిరోజు రాత్రిపూట గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండడం ప్రజలు నరకయాత్ర అనుభవిస్తున్నారు. కరెంట్ కోతలకు తోడు దోమలు విజృంభించడంతో పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందుల పాలవుతు రాత్రి వేళల్లో జగారలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఓవైపు దోమలు మరోవైపు ఉక్కపో తతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీనికి తోడు విద్యుత్ అదికారులు సబ్‌స్టేషన్, లైన్ల మరమ్మతులంటూ గంటల తరబడి విద్యుత్ కోత విధించటంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై అనంతగిరి విద్యుత్ శాఖ అధికారి సీతారాం ను వివరణ కోరగా వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయానికి గురవుతుందనీ త్వరలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చెప్పడం జరుగుతుందనీ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# యాదగిరిగుట్ట ఆలయంలో లక్ష పుష్పార్చన ప్రత్యేక పూజలు

## . శివాలయంలో విశేష పూజలు.

*యాదగిరిగుట్ట జూలై 21 ప్రభాతవార్త*

ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీలక్ష్మీ ్మ నరసింహ స్వామి ఆలయంలో



స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు... ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు అదేవిధంగా ఏకాదశి పర్వదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో నిత్య కళ్యాణ పర్వంలో పాల్గొని మొక్కుల చెల్లించుకున్నారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణ పర్వాన్ని ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం జరిపారు. వివిధ రాష్ట్రాల ప్రాంతాలకు చెందిన భక్తులు శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దర్శించుకున్నారు. యాదగిరిగుట్ట పైన శివాలయంలో ప్రత్యేక పూజలు.: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి క్షేత్రం కొండపైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తజనులు అధిక సంఖ్యలో మొక్కు పూజలు చెల్లించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో అర్చక బృందం పూజ కార్యక్రమాలు



నిర్వహించారు. ప్రాతః కాలంలో శ్రీ స్వామివారికి అభిషేక పూజలు, రుద్రాభిషేకం, రుద్ర హవనం, కల్యాణోత్సవం, సాయంకాలం సేవలు, ప్రదోషకాలంలో అభిషేక పూజలు జరగగా భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వయంభు అయిన రామలింగేశ్వర స్వామి వారి దర్శనం వల్ల కలిగే ఫలితాలను ఆలయ అర్చకులు వివరించారు. దర్శనం చేసుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. నరస్సింహ స్వామి దేవస్థానం ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకున్నారు.

# స్వయంభు సిద్దేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు



*బచ్చన్నపేట, జూలై 21 ప్రభాతవార్త :*

ప్రముఖ శైవ క్షేత్రాల్లోనూ ఒకటిగా పేరుపొందిన బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ స్వయంభు సిద్దేశ్వరస్వామి ఆలయాన్ని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈసందర్భంగా మంత్రి స్వామివారి ఆలయంలో అర్చనలు, అభిషేకంలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులతో కలిసి మంత్రిని పూజల అనంతరం శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, సిద్దుల గుట్ట ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ఆలయ ఈవో వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, జూనియర్ అధికారి శ్రీనివాస్, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది లక్ష్మీకాంత్‌రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డుల పంపిణీ



*నర్మెట, జూలై 21 ప్రభాతవార్త :*

మండలానికి నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను తహసిల్దార్ ఎండి. మహసిన్ ముస్తాబ, డిటి కురికాల వేణు సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొదటి విడతలో వచ్చిన కొత్త కార్డులు 527సవరణలు చేసిన కార్డులు 861ఆయా గ్రామాలలో డీలర్ల ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ సింగారం సాయిబాబా, జూనియర్ అసిస్టెంట్లు సాయి వెంకటేష్, బాలకృష్ణ, వీఆర్ఏలు మామిడాల రాజు, ఎలబోయిన ఐలయ్య, డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అతిథి గురుకుల విద్యార్థులకు ఆహార వితరణ

*జనగామ రూరల్, జూలై 21 ప్రభాతవార్త :*



లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ అధ్యక్షుడు తాటిరవి కుమార్ కూతురి శ్వాసద్వైత జన్మదినం సందర్భంగా జనగామ జిల్లా పసరమడ్ల గ్రామంలోని అతిథి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆహార వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే విధంగా రఘునాథపల్లి లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు నిదర్శనమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కదారి శ్రీనివాస్, కోశాధికారి రహీం పాషా, క్లబ్ పూర్వఅధ్యక్షులు లక్ష్మీనారాయణ, క్లబ్ సభ్యులు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగినటువంటి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

*ఆలేరు జులై 21 ప్రభాతవార్త*

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం ఆసక్తి హరహత కలిగినటువంటి అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జయ రాజారాం అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పీజీలో ఇతరులకు 55!! ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని అన్నారు ,

## మిర్యాలగూడ
## వార్త

## మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

మిర్యాలగూడ. జూలై 21 ప్రభాతవార్త:

మహిళల భద్రతే షీ టీం ప్రధాన లక్ష్యం అని మిర్యాలగూడ షీ టీం ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ అన్నారు. మిర్యాలగూడ షీ టీం సీఐ కరుణాకర్, ఎస్పి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సోమవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలలో షీ టీమ్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఆపదలో ఉన్న మహిళలు, యువతులు, బాలికలు ఆపత్కాలంలో షీ టీం నుండి ఎలాంటి సహాయం పొందవచ్చో, ఫిర్యాదు ఎలా చేయవచ్చో, సైబర్ వేధింపులు ఎటాక్ లు, నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళలు ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆకతాయిల వేధింపులపై ఎలా




స్పందించాలి, షీ టీం సహకారం, బాల్య వివాహాల నియంత్రణ, 100,1930 తదితర టోల్ ఫ్రీ ల వినియోగం అంతే సహాయం పై వివరించారు. అత్యవసర సమయాలలో బాధిత మహిళలు 8712670235 ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. ఉమాదేవి, హెచ్ జి రవీందర్, ఉపాధ్యాయులు పి. నాగలక్ష్మి, శ్రావ్య, నాగమ్మ తదితరులున్నారు

## రైతులకు కాంప్లెక్స్ఎరువులు,యూరియా అందుబాటులో ఉంచాలి

వీరేపల్లి మిర్యాలగూడ. జూలై 21 ప్రభాతవార్త

ప్రస్తుత వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన యూరియా ను అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం సీజన్ కొనసాగుతుందని. రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగాఉన్నారన్నారు. రైతులకు అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. దొడ్డు రకం యూరియాను రైతులకు అందించాలని కోరారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్ముకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని. ఆ ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నారు. నీటి విడుదల పై




ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లుట్ల సైదులు, వస్కుల సూర్యం, బిక్షం, సాయన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 25న విద్యుత్ గ్రీవెన్స్ డే. డి ఈ శ్రీనివాసచారి

మిర్యాలగూడ. జూలై 21 ప్రభాతవార్త:



మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలోని రైతులు,వాణిజ్య, గృహ ఇతర విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 25న ఉదయం 10 గంటలకు స్థానిక డిఈ కార్యాలయ ఆవరణలో గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు డి ఈ ఎం శ్రీనివాసచారి తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రా సెల్ ఫోరం ( సి జి ఆర్ ఎఫ్ ) ఆధ్వర్యంలో నిర్వహించే గ్రీవెన్స్ డే లో రామాంజ నాయక్, సీజీఎం, మెం బర్ ఫైనాన్స్ వెంకట్ తదితరులు పాల్గొని వివిధ కేటగిరీలకు సంబంధించిన వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని, ఈ కార్యక్రమానికి హాజరయ్యే వినియోగదారులు ఆధార్ కార్డు, కరెంట్ బిల్లు రసీదులు తీసుకొని సకాలంలో హాజరు కావాలన్నారు.

## అసంఘటిత రంగ కార్మికుల హక్కులు కాపాడాలి

మిర్యాలగూడ. జూలై 21 ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటితరంగ కార్మికుల హక్కులు కాపాడాలని సీపీఐ జిల్లా నాయకులు మహమ్మద్ సయీద్ కోరారు. సోమవారం మిర్యాలగూడ పట్టణం జీప్ కార్ అడ్డా వద్ద డ్రైవర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్లకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలన్నారు. అనంతరం సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా సహిద్. అధ్యక్షులుగా షేక్ సయ్యద్, ఉపాధ్యక్షులుగా షేక్ షఫీ, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఖయ్యూం, సహాయ కార్యదర్శిగా ముత్యాల శివ, ప్రచార కార్యదర్శిగా మామిడాల శివ, కోశాధికారిగా బి వినయ్, కార్యవర్గ సభ్యులుగా ఎం సురేష్, ఎండి రియాజ్ బాలరాజులను ఎంపిక చేయగా గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్ ఎండి అస్గర్ అలీ. పట్టేటి వెంకన్న. గోప నాయక్. పాషా తదితరులు పాల్గొన్నారు

## అచ్యుతానందన్ మృతి ఎర్రజెండాకు తీరని లోటు

మిర్యాలగూడ. జూలై 21 ప్రభాతవార్త



సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ అకాల మరణం ఎర్రజెండా కు తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సిపిఎం కార్యాలయంలో అచ్యుతానంద చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దగా చదువు లేకపోయినా కార్మిక నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి కేరళ ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు.కేరళ ప్రజలతో అచ్యుతానందన్ ఎంతో ఆప్యాయతగా ఉండేవారని. నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటాలుసాగించారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు. మండల కార్యదర్శులు రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, నాయకులు కోడిరెక్క మల్లయ్య, పిల్లుట్ల సైదులు, కరిమున్నిసా, అరుణ, రామారావు తదితరులు పాల్గొన్నారు

## దరఖాస్తుల ఆహ్వానం ప్రత్యేక అధికారి నాగలక్ష్మి

మిర్యాలగూడ. జూలై 21 ప్రభాతవార్త:

మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ గ్రూప్ నందు ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి ఎస్. నాగలక్ష్మి కోరారు. సోమవారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ 2025 2026 విద్యా సంవత్సరానికి గాను నిర్ణీతగ్రూపులో ప్రవేశం పొందుకోరే విద్యా ర్థులు మండలంలోని వివిధ గ్రామాలకు చెంది 10వ తరగతి ఉత్తీర్ణులైన బాలికల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా విద్యార్థులకు వసతి గృహ సౌకర్యం ఉందన్నారు.

## జాతీయ సాహితీ పురస్కారాన్ని అందుకున్న కృష్ణ కౌండిన్య

రామన్నపేట, జూలై 21 ప్రభాతవార్త



తెలుగు సాహిత్య అకాడమీ, శ్రీ సత్య సాయి జిల్లా రచయితల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హిందూపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ముట్నూరి కృష్ణారావు జాతీయ సాహితీ పురస్కారాన్ని ప్రముఖ కవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్యకు ప్రముఖ యోగా గురువు రవి శంకర్, గజల్ శ్రీనివాస్ ల చేతుల మీదుగా అందజేశారు. వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారికి ఇచ్చే పురస్కారాల్లో భాగంగా కవిగా, అధ్యాపకునిగా పలు రచనలు చేయడమే కాకుండా అనేక సాహితీ కార్యక్రమాలను నిర్వహిస్తూ సాహితీరంగంలో విశేషమైన కృషి చేస్తున్నందుకు గాను ఈ పురస్కారాన్ని కృష్ణ కౌండిన్యకు అందించారు. పురస్కారాన్ని స్వీకరించిన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వర్లరావుతో పాటు అధ్యాపకులు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య, సాహితీ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, సృజన సాహితీ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్, డాక్టర్ మహ్మద్ హసేనా, తేజస్విని సాహితీ సంస్థ నిర్వాహకులు పెండోట సోము, ఏభూషి నరసింహ, శీలం భద్రయ్య తదితర కవులు, రచయితలు అభినందనలు తెలియజేశారు.

## ప్రమాదకరంగా ఉన్న ఫౌంటెయిన్ కుదించాలి

మిర్యాలగూడ. జూలై 21 ప్రభాతవార్త

పట్టణంలోని తడకమళ్ళ క్రాస్ రోడ్లో ఏర్పాటు చేసిన ఫౌంటేన్ నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందని బీజేపీ వన్ టౌన్ అధ్యక్షులు బంటు గిరి అన్నారు. తక్షణమే ఫౌంటెయిన్ కుదించాలని కోరుతూ సోమవారం బీజేపీ వన్ టౌన్ ఆధ్వర్యంలో ప్ల కార్డులు ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం రోడ్డు ని వంద ఫీట్ల మేరకు వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, ఎడ్ల రమేష్, రేపాల పురుషోత్తంరెడ్డి, బంటుసైదులు, అశోక రెడ్డి, నాగిరెడ్డి, సీతారాంరెడ్డి, లక్ష్మణ్ సింగ్, యాదగిరి. చిల్లంచర్ల అభి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న కేంద్ర స్వచ్ఛ పరిరక్షణ ఆడిటర్లు



*మేళ్లచెరువు జూలై 21 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును సోమవారం కేంద్ర స్వ చ్ఛ పరిరక్షణ ఆడిటర్లు మురళిస్వామి, సలీమ్‌లు దర్శించుకున్నారు. అభిషేకములు, ప్రత్యేక అర్చనలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఆల య మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి,చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక శివవిష్ణు వర్ధనశర్మ,శివధనుం జయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు పాల్గొన్నారు.

## వేణుగోపాలునికి సహస్రనామ ఫల పుష్పార్చన



*హుజూర్ నగర్ రూరల్, జూలై 21, ప్రభాతవార్త*

మ్తండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోనిశ్రీ శాల్మలికంద ఆది వరాహ లక్ష్మీ మ్మనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో బహుళ ఏకాదశి సందర్భంగా సోమవారం ఉదయం స్వామివారికి సహస్రనామ ఫల పుష్పార్చన పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అర్చకులుస్వామివారికి తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ, ప్రసాద వితరణ జరిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్ కుమార్, కోల కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య, వేముల నరసింహారావు, పెనుబెల్లి హనుమంతరావు, మెరిగా కవిత, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష ్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, పరవాస్తు శ్రీనివాసచార్యులు ,వేముల వెంకట లక్ష ్మణరావు, అద్దంకి శ్రీనివాసరావు, యరగాని వీరస్వామి, మాడుగుల లింగయ్య, చిమట సైదులు, యరగాని వెంకటేశ్వర్లు, గురవయ్య, రెబ్బ శ్రీనివాస్, కామిశెట్టి అంజయ్య, యరగాని గోపాలం, యలమంచమ్మ, సురభి సైదులు ,శాంతమ్మ ,ఆలయ సిబ్బంది , భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.



*మఠంపల్లి. జులై 21 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి మ్మ చెంచులక్ష్మి మ్మ సమేత శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ మ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ ముహుర్తములు 26వ తేది నుంచి ప్రారంభం

*మేళ్లచెరువు జూలై 21 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మలు మాట్లాడుతూ చాలా పవిత్రమైన శ్రావణమాసం ఈనెల 25వ తేది తొలి శుక్రవారంతో మొదలవుతుందని, అనేక శుభ కార్యక్రమా లకు, వివాహములకు 26వ తేది నుంచి మంచి ముహుర్తములు ఉన్నాయని తెలిపారు. వివాహములకు జూలైలో 26, 30, 31, ఆగష్టలో 1, 3, 5,7, 8, 9, 10, 11, 12, 13, 14, 17, సెప్టెంబర్‌లో 23, 24, 26, 27, 28, అక్టోబర్‌లో 1, 2, 3, 4, 8, 10, 11, 12, 22, 24, 29, 30, 31, నవంబర్‌లో 1, 2, 7, 8, 12, 13, 15, 22, 23, 26, 27, 29, 30, మొత్తం మీద జూలైలో మూడు రోజుల్లో, ఆగష్టలో 12 రోజులలో, సెప్టెంబ ర్‌లో 5 రోజుల్లో, అక్టోబర్‌లో 13 రోజుల్లో, నవంబర్‌లో 13 రోజుల్లో వివిధ సమయాలతో అనేక పెండ్లి మహుర్తాలు ఉన్నాయన్నారు. ఆగష్ట 21 నుంచి సెప్టెంబర్ 21 వరకు భాద్రపదమాసం శూన్యమాసం కావడంతో ముహుర్తాలు లేవని, డిసెంబర్ 8 నుంచి ఫిబ్రవరి 6 వరకు పెండ్లి ముహుర్తాలు లేవని తెలిపారు. శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కా ర్య క్ర వ మా ల లో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి,ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్త లు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







## నిరుపేదలకు అల్పాహారం పంపిణీ



*నేరేడుచర్ల జూలై 21 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లయన్స్ క్లబ్‌ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి మనవరాలు శ్రీకాంత్ రెడ్డి సుష్మ దంపతుల కుమార్తె బోధ నిధి పుట్టినరోజు సందర్భంగా సోమవారం సుమారు 300 మంది నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లు బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, గుండా సత్యనారాయణ, కొణతం ఆదిరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, చిలక రాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, చిత్రం విశ్వనాథం, తక్కెళ్ళ నాగార్జున, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన నాయకుడిని పరామర్శించిన నేతలు

*నేరేడుచర్ల జూలై 21 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండల చింతకుంట్ల గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ నాయకుడు మంత్రి సైదయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి గాయపడి న విషయం తెలిసిన మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు సోమవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు, ఆయన వెంట మండల పార్టీ ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్,ఎస్ సి సెల్ అధ్యక్షులు నందిపాటి గురవయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు అంబటి నాగయ్య, బి ఆర్ఎస్ నాయకులు మాతంగి శేఖర్, పేరం రాములు, జల్ది కోటయ్య తదితరులు పాల్గొన్నారు



## సుబ్బారావు జన్మదిన వేడుకలు

*హుజూర్నగర్ రూరల్, జూలై 21 , ప్రభాతవార్త:*



టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈద్పుగంటి సుబ్బారావు జన్మదిన వేడుకలు బూరుగడ్డ గ్రామంలో గ్రామ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిప్సీ అనాధాశ్రమం లోని అనాధలకు,వృద్ధులు, వికలాంగులకు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బూరుగడ్డ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యరగాని భిక్షం,గడ్డం నాగయ్య మాట్లాడుతూ తమ అభిమాన నాయకులు సుబ్బారావు జన్మదిన వేడుకలను అనాథలు,వృద్ధులు,వికలాంగుల మధ్య చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామంలో పేదలకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కరించే నాయకుడని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత పదవులను చేపట్టాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ యరగాని గురవయ్య, గూడెపు నవీన్ కుమార్, యరగాని నాగరాజు , యరగాని నరసింహారావు, యరగాని సైదులు,బత్తిని వీరబాబు, తోట వీరబాబు, బత్తిని శివాజీ, రెబ్బ శ్రీను, యరగాని సతీష్, యరగాని మట్టపల్లి, పెనుబల్లి హనుమంతరావు, బత్తిని సైదులు, గూడెపు చంద్రయ్య, క్రిష్ణయ్య, యరగాని వెంకటేశ్వర్లు, కస్తాల సాయి కుమార్, పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

*హుజూర్ నగర్ టౌన్, జూలై 21 ప్రభాతవార్త :*

అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 86వ జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలోని ఇంది రా భవన్ లో ఐ ఎన్ టి యు సి పట్టణ కమిటీ అధ్వర్యం లో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతి థిగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగ న్న గౌడ్ పాల్గొని జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి స్థానిక నాయకులతో కలిసి మల్లికార్జున ఖర్గేకు జన్మది న శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లి ఖార్జున్. ఐ ఎన్ టి యు సి ని యోజకవర్గ అధ్యక్షులు బెల్లం కొండ గురువయ్య. బ్లాక్ అధ్యక్షు లు చిట్యాల అమర్నాథ రెడ్డి, మండల అధ్యక్షులు మేళ్ళచెరు వు ముక్కంటి, పట్టణ అధ్యక్షు లు పాశం రామరాజు, యూని యన్



నాయకులు సలిగంటి జానయ్య, కాల్వ పెద్ద వేంకటేశ్వ రావు, చీకూరి అంజయ్య తదిత రులు పాల్గొన్నారు

## నర్సంపేటలో భారీ వర్షంతో జలమయమైన వీదులు

నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త



ఇంతకాలం నర్సంపేట డివిజన్‌లో భారీ వర్షం కురియక పోవడం వల్ల ఉక్కపోతతో అటు ప్రజలు పంటలు ఎండిపోతూ ఇటు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని వీదులన్ని జలమయమయ్యాయి. పట్టణంలోని 15వ వార్డు సోల్తి సారయ్య వీది, అదేవిధంగా 20వ వార్డుతో పాటు మాదన్నపేట రోడ్డు, పాఖాలరోడ్డు సెంటర్, జలమయమయ్యాయి. సైడు కాల్వలు అస్థవ్యస్థంగా ఉండటంతో వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇదిలా ఉంటే పదో వార్డులో నగర పంచాయతీ పక్కన ఉన్న గల్లీలో ఇండ్లలోని నీరు వెళ్లడంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి పదో డివిజన్ ఇంచార్జి మోటం రవికుమార్, నగర పంచాయతీ సిబ్బందితో జెసిబి తెప్పించి నీటిని బయటకు పంపారు. ఈ ఖరీఫ్‌లో భారీ వర్షం ఇదే అయినందున రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## నర్సంపేట నుండి అరుణాచలంకు సూపర్ లగ్జరి బస్సులను ప్రారంభించిన డిపో మేనేజర్

నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి కాణిపాకం, వెల్లూరు గోడ్డెన్ టెంపుల్, అరుణాచలగిరి ప్రదర్శన, కాంచిపురం, తంజావూరు నుండి విజయవాడ ద్వారా నర్సంపేటకి ఐదు రోజుల టూర్ ప్యాకేజికి రెండు సూపర్ లగ్జరీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నర్సంపేట గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో అరుణాచలం క్షేత్రానికి రెండు సూపర్ లగ్జర్ బస్సులను బుకింగ్ చేసుకోవడం చాలా సంతోషకరమని మిగతా నరర్సంపేట ప్రాంత ప్రయాణికులు కూడా బుక్కింగ్ చేసుకొని అవకాశం ఉందని ఈ టూర్ ప్యాకేజిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో ఆఫీస్ సూపరెండెంట్ రంజిత్, డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, గౌడ సంఘం ముఖ్య సభ్యులు వెంకటేశ్వర్లు, రవి, డిపో ఆఫీస్ స్టాఫ్ సూపర్ వైజర్లు, మెకానిక్ సిబ్బంది, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శవాణి విద్యాకేతన్ పాఠశాలలో బోనాల వేడుకలు

దుగ్గొండి, జులై 21, ప్రభాతవార్త



ఆదర్శ వాణి విద్యానికేతన్ పాఠశాలలో ఆశాడమాసం సందర్భంగా సోమవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహిం చారు. ఉపాధ్యాయు రాలు తెలంగాణ సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముస్తాబై బోనాలను తయారు చేసి తలపై ఎత్తుకొని పోతరాజుల నృత్యాలతో బ్యాండు మేళాలతో అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రవి, డైరెక్టర్ బత్తిని బిక్షపతి పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి, చెరువులు సమృద్ధిగా నిండి రైతుల పంటలు బాగా పండాలని దేవున్ని వేడుకున్నారు. ప్రతి సంవత్సరం జరుపుకునే బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను ముందు తరాలకు తెలియజేయాలన్నారు. బోనం ఎత్తుకొని ఆడంబరంగా ఆడపడుచులు ఉపవాసం ఉంటారు. భక్తితో భోనాన్ని సమర్పిస్తారు. పిల్లలు, పాపలు చల్లంగా ఉండాలని దేవున్ని వేడుకుంటారన్నారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి



ఆలేరు జులై 21 ప్రభాతవార్త

అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ వెలగల బాలయ్య ,కామ్రేడ్ వడ్డెమాను శ్రీనివాసు ల వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కార్మికులు, కర్షకులు, పేదల పక్షాన నిలబడి పోరాడి. బలమైన ప్రజా ఉద్యమాలే వారిపట్ల నిజమైన నివాళులు అని అన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్, వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేశం, చెన్న రాజేష్, కాసుల నరేష్, మద్దెల కుమార్, యాసారపు ప్రసాద్, చెక్క పరుశరాములు, ఎండి ఖలీల్, మోరిగాడి అశోక్, మోరిగాడి అంజయ్య, ఘనగాని రాజు, గ్యార భాస్కర్, కొరుటూరి ఉపేందర్, బర్ల సిద్ధులు, సట్ సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ శంకుస్థాపనలు

మోటకొండూర్ జూలై 21 ప్రభాతవార్త

నేడు పలు అభివృద్ధి కార్యక్ర మాలకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు లు తెలిపారు ఈ సందర్భంగా మండల పరిధిలోని కాటేపల్లి, కదిరిని గూడెం, ముత్తిరెడ్డిగూడెం, చాడ, చామాపూర్, తేర్యాల, పెద్ద బావి, చాకంపల్లి, అమ్మనబోలు, ఇక్కుర్తి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు సిసి రోడ్లు , ఇందిరమ్మ ఇండ్లు, బస్టాండ్ , కమ్యూనిటీ హాల్ , స్కూల్ కాంపౌండ్ వాల్, స్కూల్ బిల్డింగ్,కు గ్రామపంచాయతీ భవనంకు, అండర్ డ్రైనేజీ లకు శంకుస్థాపనలు, వాటర్ ప్లాంట్ ప్రారంభం,చేయనున్నట్లు తెలిపారు

## ఆటో డ్రైవర్లకు మాజీ ఎంపీటీసీ చేయూత



ఆలేరు జులై 21 ప్రభాతవార్త

ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ల కొరకు గ్రామ మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ ఆలేరు పట్టణంలోని ఆటోల అడ్డ వద్ద ఆటోలు నిలుపుట కోసం మట్టి పోయించడం జరిగినది . అడ్డా వద్ద చెట్లు నాటిన ప్రకృతి ప్రేమికుడు ఇక్కిరి సిద్ధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలోఇక్కిరీ శ్రీహరి, మడిపెల్లి రమేష్, ఎస్ డి.జాఫర్, బండి సిద్దులు, దూడల నగేష్, కూరాకుల మల్లికార్జున్, ఏ. సిద్దులు, వడ్డేమాన్ శ్రీను, ఇక్కిరీ సిద్దులు, కడకంచి రాములు, యాదగిరి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి, జూలై 21 ప్రభాత వార్త

గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బొందుగుల సత్యనారాయణ మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు బొందుగుల యాదగిరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధమల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శాగరాజు,గడిపే సత్యనారాయణ ,శాగ కనకరాజు, శాగ రామచందర్, మాడిశెట్టి సురేందర్, ఇటికాల బాల్నర్స్,శాగ మల్లయ్య, గడిపే సత్యనారాయణ, శాగ లింగయ్య, పాల్గొన్నారు




## గంధమల్ల రిజర్వాయర్ సామర్థ్యం పెంచాలి



రాజాపేట, జులై 21 ప్రభాతవార్త:

గంధమల్ల రిజర్వాయర్ సామర్థ్యం పెంచాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య,సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం లు డిమాండ్ చేశారు. సోమవారం రాజాపేటలో సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సమావేశం ఎండి దస్తగిరి అధ్యక్షతన జరుగగా వారు పాల్గొని మాట్లాడారు. నాలుగు టిఎంసిలుగా ఉన్న సామర్థ్యాన్ని ఐదు టిఎంసీలుగా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. 29వ తారీకు వలిగొండలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యలను పార్టీ కార్యకర్తలు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో జెడ్పిటిసి,ఎంపీటీసీ, సర్పంచిగా అన్ని గ్రామాలలో సిపిఐ పోటీకి ఉంటుందన్నారు. గంధమాల రిజర్వాయర్ ను పూర్తి చేసి అన్ని గ్రామాల చెర్వులు నింపాలని అన్నారు. గ్రామాలలో రోడ్లు అన్ని గుంతలగా మారాయని మరమ్మతులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం, సిపిఐ సహాయ కార్యదర్శి మూలపోచయ, రైతు సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు కరుణాకర్, జంగా అంజయ్య, మూల హరినాథ్, ఉప్పల్ రెడ్డి,వాకిటి రామచందర్, కర్నాటి రాజేష్, లక్షీ మపతి, ఆకుల బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ ప్రెస్ క్లబ్ నూతన అద్యక్షులు గా చామల



మోటకొండూర్ జూలై 21 ప్రభాతవార్త

మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్షి మ్మ ఫంక్షన్ హాల్ లో సోమవారం రోజున మోట కొండూర్ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా చామల మహేందర్ రెడ్డి (వార్త) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా షేక్ ఉస్మాన్(ప్రజా పక్షం) ,ప్రధాన కార్యదర్శి గా గుర్రాల నాగరాజు (క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ), కోశాధికారి గా కంది చంద్ర కళ వెంకట్రాంరెడ్డి (రాయల్ పోస్ట్), జాయింట్ సెక్రటరీ సుధగాని నవీన్ గౌడ్, (మన తెలంగాణ)సహయ కార్యదర్శులు గా ,కోల పరశురామ్ (మనం) ,పుల్లె నరేష్ (నవ తెలంగాణ), కమిటీ సభ్యులుగా గట్టికొప్పుల శ్రీనివాస్ (నిజం చేపుతాం) లు ఎన్నిక య్యారు .ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం తో పాటు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణం తో పాటు పలు అంశాలను చర్చించారు ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందు జర్నలిస్టు మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## అర్హత కలిగినటువంటి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

ఆలేరు జులై 21 ప్రభాతవార్త

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం ఆసక్తి హరహత కలిగినటువంటి అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జయ రాజారాం అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పీజీలో ఇతరులకు 55!! ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని అన్నారు ,

## 23 న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

.నూతనకల్.. జూలై 21 (ప్రభాతవార్త).

.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పరిరక్షించాలని, కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23 వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని పీడీఎస్యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, విద్యారంగాన్ని మొత్తం కార్పొరేట్ వ్యక్తులకు దారా దత్తం చేసిందని అన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు




చేస్తామని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని, ప్రభుత్వ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్నటువంటి అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినప్పటికీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం విద్యారంగ సమస్యల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు, తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం దారుణం అని అన్నారు. ఈ నెల 23వ తేదీన విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న విద్యాసంస్థల బంద్ కు విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు బన్నీ, మనోజ్, సాయి, విష్ణు, హరి, సురేష్, వీరన్న, వెంకటేష్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



## కేజీబీవీలో ఇంటర్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

.మోతె .. జూలై 21 (ప్రభాతవార్త)..




మోతె మండల కేంద్రంలోని కేజీబీవీ లో నేడు ఇంటర్ ప్రవేశాలకు మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రత్యేక అధికారి క్రాంతి కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26 సంవత్సరానికి గాను ఈ నెల 22 న యం.పి .హెచ్. డబ్ల్యూ, (బాలికలు) యంఎల్ టి వోకేషనల్ కోర్సులకు కొన్ని సీట్లు అందుబాటులో ఉన్నాయని, వాటికి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సామాజిక సేవలో రిటైర్డ్ టీచర్ జంగిలి ఉపేందర్ రావు

నాగారం జూలై 21 ప్రభాత వార్త

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి ఉపేందర్ రావు సామాజిక సేవ లోముందున్నాడు. ఫణిగిరి నుండి వర్ధమానుకోట కు వెళ్లే దొనక బాట గుంతలు ఏర్పడి, రైతులు, యువకులు, ఇబ్బందులు పడుతున్నారని తెలియగానే వెంటనే స్పందించిన ఆయన 50 వేల రూపాయల వ్యయం తో మొరం పోయించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టిన ఊరు కోసం కుల మత భేదం లేకుండా సామాజిక సేవ చేసే అవకాశం దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆని అన్నారు. రైతుల కు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తన స్వంత ఖర్చులతో మొరం పోయించిన సందర్భంగా రైతులు, యువకులు, హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి సింగిల్ విండో చైర్మన్ గుంట కండ్ల అశోక్ రెడ్డి మాజీ సర్పంచ్



సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ నాగు సరస్వతి వెంకన్న, పెరుమళ్ళ జాన్ వెస్లీ, మామిడి కృష్ణ, కల్లెట్లపల్లి రాములు, సూరయ్య, తిగుళ్ల వెంకన్న, తిగుళ్ల సురేష్, రామ్మూర్తి, బుక్కరాజు సోమయ్య, గట్టు రవి, ఎర్ర సాయిలు, ఆకారపు సోమయ్య, వెంకటయ్య, జన్నయ్య, జయ రాములు, కడారి సోమ నరసయ్య , రావుల లింగయ్య, మేడ సోమయ్య, ఎస్కే రఫీ, వేముల యాదగిరి, బత్తుల రామలింగయ్య, యాకూబ్ బిలి, వల్లాల రామయ్య, వంగూరి ఆవులయ్య, యాదవ సంఘం యువకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి ,జూలై 21 (ప్రభాతవార్త)



ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువనమోదైనా.. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఆయన హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపించడం జరుగుతుందన్నారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని, గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని, కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను సీఎం ఆదేశించారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు. యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలని, స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండి రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు . శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని ఏమి కోరారు. ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని, రేషన్ కార్డు పంపిణీ నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా వైద్యాధికారి మనోహర్, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం రూరల్ పోలీసులకు ఫిర్యాదు

మిర్యాలగూడ. జూలై 21 (ప్రభాతవార్త)



హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ బస్టాండ్ కు చేరుకున్న స్నేహితుని అతని తండ్రిని బైక్ పై తీసుకొచ్చేందుకు అని స్వగ్రామం నుంచి బయలుదేరిన యువకుడు అదృశ్యమైన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. రూరల్ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం కొత్తపేటకు చెందిన కుర్ర సందీప్ కు ఈనెల 19వ తేదీ రాత్రి 9.30 గంటలకు గ్రామానికి చెందిన షేక్ సమీర్ ఫోన్ చేసి తనతో పాటు తన తండ్రి పికప్ చేసుకోవాలని సందీప్ ను కోరారు. ఈ క్రమంలో సందీప్ తన పక్కింటి వ్యక్తి మధు బైక్ పై మిర్యాలగూడ కు బయలుదేరారు. అయితే బస్టాండుకు వెళ్లకుండా తన కుమారుడు అదృశ్యమయ్యాడని యువకుని తల్లి కుర్ర ఉమా ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ ఐ లక్ష్మయ్య తెలిపారు

## వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులుగా అయితగోని శ్రీనివాస్.

సూర్యాపేట టౌన్, జూలై 21, (ప్రభాతవార్త)



వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా అయితగోని శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆదివారం రాత్రి గాంధీనగర్ సమీపంలోని కేపీఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా శాఖ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గంధం రంగారావు, కోశాధికారిగా సన్నీల్లు యాదయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా పార్వతిలను ఎన్నుకున్నారు. నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు జె. చంద్రయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించగా అబ్జర్వర్ లుగా తాళ్ల శ్రీనివాస్, శక్రు నాయక్, వెంకటరత్నంలు వ్యవహరించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

## ఎల్ఓసి చెక్కు అందజేత

చౌటుప్పల్, జూలై 21 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన సొప్పరి యాదయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ. 2.50 లక్షల ఎల్ఓసి చెక్కును సోమవారం మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధయనక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా, సీనియర్ నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, బక్క శ్రీనాథ్, వీరమల్ల సత్తయ్యగౌడ్, సుర్కంటి బాలక్రిష్టారెడ్డి, పాలకుర్ల సాయి, కిషోర్, సొప్పర శంకర్ తదితరులున్నారు.



## శతాధిక వృద్ధురాలు చాంది మృతి

మిర్యాలగూడ. జూలై 21 (ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం జంకుతండకు చెందిన శతాధిక వృద్ధురాలు దానవత్ చాంది(105) సాయంత్రం మృతి చెందారు. మృతురాలు చాంది కి నలుగురు కూతుళ్ళు కుమారుడు ఉన్నారు. తండాలో అందరికంటే పెద్ద వయస్సు తో పాటు అత్యధిక కాలం జీవించిన వృద్ధురాలిగా పేరు గడించారు. ఆమె మృతి పట్ల బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్ సంతాపం తెలిపారు.

# మరో పది రోజుల్లో ముగ్గుపోయకపోతే ఇళ్లు రద్దే

## ప్రత్యామ్నయ ఏర్పాట్లల్లో నిమగ్నమైన అధికారులు

భువనగిరి, జూలై 21 ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అయి నెలలు గడిచిపోతున్నా ముగ్గు పోయని లబ్దిదారులకు మంజూరు అయిన ఇండ్లను రద్దు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద ఇండ్ల నిర్మాణాలకు పచ్చ జెండా ఊపింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ నిలువ నీడ లేని నిరుపేద లబ్దిదారులకు ఇండ్లు నిర్మించుకోవడానికి సొంత స్థలాలు లేకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పథకం అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వం తొలుత సొంత ఇంటి స్థలం ఉండి ఇండ్లు లేని లబ్దిదారులకు ప్రాధాన్యత కల్పిస్తూ మార్గదర్శకాలను జారీ చేసింది. మంజూరు అయిన ఇళ్లను నిర్దిష్ట గడువులోపు పూర్తి చేసుకోకపోతే రద్దు చేయడం జరుగుతుందని ప్రొసీడింగ్స్ పొందిన లబ్దిదారులకు మంజూరీ పత్రాల్లోనే స్పష్టంగా వెల్లడించారు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో గల 428 గ్రామ పంచాయతీల్లో ఇప్పటి వరకు ఒక ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మిగతావి వివిధ దశల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయని సంబంధిత అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లా పరిధిలోని భువనగిరి అసెంబ్లీ పరిధిలో 3256 ఇండ్లు, ఆలేరు నియోజవకర్గ పరిధిలో 3542, మునుగోడు నియోజవకర్గ పరిధిలో 1314 ఇండ్లు, తుంగతుర్తి పరిధిలో 573, నకిరేకల్ నియోజవకర్గంలో 689 చొప్పున జిల్లా వ్యాప్తంగా 9374 ఇండ్లు మంజూరు అయ్యాయి. వీటిలో ఇప్పటి వరకు 2364 మంది లబ్దిదారులు ముగ్గు పోయనట్లు, 7010 మంది లబ్దిదారులు మార్కింగ్ చేసుకున్నట్లు, 1484 మంది లబ్దిదారులు బేస్‌మెంట్ వరకు నిర్మాణాలను చేపట్టినట్లు, 198 మంది లబ్దిదారులు రూఫ్ లెవల్, మరో 86 మంది రూఫ్‌కాస్ట్ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. ఇందులో ఆలేరు నియోజవకర్గంకు చెందిన ఒక లబ్దిదారుడు ఇంటి నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు.

### నిరంతరం పర్యవేక్షణ..

ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా నిరంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. దశాబ్ద కాలంగా ఇండ్లను నిర్మించుకోవడానికి నిధులు మంజూరు కాకపోవడంతో ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు ఇండ్లను నిర్మించుకోవడానికి జిల్లా అధికార యంత్రాంగం ఇసుక కొరతను పరిష్కరిస్తూ స్టీలు, సిమెంట్ ధరలను అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్ సారథ్యంలో ఏర్పాటు అయిన అధికారుల బృందం చేస్తున్న ప్రయత్నాలు కొంత మేర సఫలీకృతమౌతున్నాయి. మేస్త్రీల కొరత, చేతిలో చిల్లి గవ్వలేని నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి ముగ్గు చూపడం లేదని తెలుస్తుంది. ప్రభుత్వం కటిక పేదరికంలో మగ్గుతున్న నిరుపేదలను హక్కున చేర్చుకోవడానికి ప్రభుత్వం నేరుగా ఇండ్లను నిర్మించి చేయూతనందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ప్రజా ప్రతినిధులు అభిప్రాయ పడుతున్నారు.




# ట్రాక్టర్ బోల్తా.. ఒకరు మృతి

సంస్థాన్‌నారాయణపురం, జూలై 21 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం కడీలబావితండా సమీపంలో సోమవారం ట్రాక్టర్ ఫల్టీ పడిన సంగటనలో ఒకరు దుర్మరణం చెందారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్ గ్రామానికి చెందిన దండుగుల రంజిత్ కంప్రెషర్ ట్రాక్టర్‌పై డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పనిమీద ఆరుట్ల గ్రామానికి వెళ్తున్న సమయంలో రాచకొండ ప్రాంతంలోని కడీలబావి తండా మూల మలుపు వద్ద ఎరురుగా డీసీఎం రావడంతో ట్రాక్టర్‌ను రోడ్డు దింపాడు. అదే సమయంలో రోడ్డు పక్కనే ఉన్న గుంతలో ట్రాక్టర్ పడిపోయి ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో రంజిత్‌కు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. కాగా మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరిత గతిన పూర్తి చేసుకోవాలి

చౌటుప్పల్, జూలై 21 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని పేదలు ఉండకూదన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిందని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మున్సిపాలిటీలోని 10వ వార్డుకు చెందిన చింతల మమత మహేందర్‌కు మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, దేవ రాజు, పోలోజు శ్రీనివాసచారి, మహ్మద్ చాంద్‌పాషా, రావర్తి సైదులు, భాస్కర్, ఎండి.అజాం తదితరులున్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

సంస్థాన్‌నారాయణపురం, జూలై 21 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో గుజ్జ, వావిళ్లపల్లి ఎంపిటిసీల పరిధిలో నిర్వహించిన సమావేశాల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జెడ్పీటిసితో పాటు ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు సభ్యులను మెజార్టీ స్థానాల్లో గెలుచుకునేలా పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, తంగెళ్ల సత్తయ్య, జక్కర్తి భిక్షపతి, ఆత్మూరి రాములు, ఎలిజాల శ్రీను, కుకుడాల మహేందర్‌రెడ్డి, జక్కర్తి నర్సింహ, చాపల రాములు, చెన్నకేశవులు, నర్సింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, గోపాల్ తదితరులున్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

హాలియా, ప్రభాతవార్త, జూలై 21:



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఏఐసిసి సెక్రెటరీ ,ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సంపత్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయకులు అన్నారు. సోమవారం హాలియాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పార్టీ బలోపేతానికి నడుం బిగించాలన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో పదవులు వస్తాయన్నారు. ఒకరికొకరు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, కొండేటి మల్లయ్య, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండలాధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధవి, కాకునూరి నారాయణ గౌడ్, గౌని రాజ రమేష్ యాదవ్, చంద్రశేఖర్, భగవాన్ నాయక్, మజార్, పబ్బు యాదగిరి, సోమన్న, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, భానుచందర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున్ కార్గే జన్మదిన వేడుకలు

హాలియా, ప్రభాతవార్త, జూలై 21:

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హాలియాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసిసి సెక్రెటరీ సంపత్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయకులు కేక్ ని కట్ చేసి కార్యకర్తలకు పంచారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జాతీయస్థాయిలో మల్లికార్జున్ కార్గే విశేషంగా కృషి చేస్తున్నారని కార్యకర్తలంతా వారికి అండగా ఉంటూ వారి ఆదేశాల మేరకు పని చేయాలన్నారు. కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి, కొండేటి మల్లయ్య, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, గోపగాని మాధవి, కుందూరు వెంకటరెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, చంద్రశేఖర్, భగవాన్ నాయక్, రావాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐసిసి కార్యదర్శి కి ఘన స్వాగతం

హాలియా, ప్రభాతవార్త, జూలై 21:



ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం హాలియాలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించి అనంతరం శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజా ప్రసాద్, పగడాల నాగరాజు, రాంబాబు, సురేష్, సంతోష్ రెడ్డి, ముని నాయక్, శ్రీకాంత్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ జోలికి వస్తే అంతం తప్పదు

కొత్తగూడ ఆగస్టు 21 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జీవో నెంబర్ 49 ని ప్రవేశ పెట్టడాన్ని ఆదివాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ మండల బంద్ కి ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఈనెల 21న బందుకు పిలుపు ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అన్ని ఏజెన్సీ మండలాలు బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. సోమవారం మండల మండల కేంద్రంలో బంద్ లో పాల్గొన్న ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఆదివాసీ ప్రజా సంఘాలు,ఆదివాసి ఉద్యోగుల సంఘం, ఆదివాసి దొర పటేళ్ల సంఘం బందులో పాల్గొని బంధుని విజయవంతం చేయడం జరిగింది. ఈరోజు బందుకు సహకరించిన మండల ప్రజలకు వర్తక వ్యాపారులకు కృతజ్ఞతలు తెలుపుతూ తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు ఆగబోయిన రవి, మల్లెల రాము మాట్లాడుతూ "కుమ్రం భీం"ఆసిఫాబాద్ జిల్లాలో జీవో 49 నీ రద్దు చేయాలనీ ఆదివాసీల అస్తిత్వాన్ని, సాంస్కృతి సంప్రదాయాలను ఐదవ షెడ్యూల్ హక్కులు చట్టాలు కాపాడాలని జీవో నెంబర్ 49 ద్వారా ఏర్పాటు చేయబోతున్న కొమరం భీం కన్సర్వేషన్ కరిడర్ కోసం లక్షన్నర ఎకరాల అటవీ భూమిని వన్యప్రాణి సంరక్షణ కోసం 600 కోట్ల రూపాయల కేటాయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్గఢ్ మహారాష్ట్ర ని కలుపుకొని కన్వర్షన్ కెరడర్ ను ఏర్పాటు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయి. జీవో 49 అమలుతో ఆదివాసీల అస్తిత్వం దెబ్బతింటుందని ఏటూర్ నాగారం భద్రాచలం ఆసిఫాబాద్ ప్రాంతాలలో ఉన్న ఆదివాసులు కనుమరుగు అయ్యే



అవకాశం ఉంది కాబట్టి ఆ జీవో ను రద్దు చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసి సంఘాలు పలు డిమాండ్స్ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు ఐటీడీలను పునరుద్ధం చేసి ఐటిడి ఎలా పరిధిలో ఉన్న 29 శాఖల జీవులను కలిపి చట్టం చేయాలి. ట్రైబల్ అడ్వైజర్ కమిటీ నీ ఏర్పాటు చేయాలి జో వరంగల్ స్థానంలో మరో జీవుల ఏర్పాటు చేసి ఆదివాసులకు ఐటిడి ద్వారా ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీలు ప్రకటించాలి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసి మంత్రి ఆదివాసి ఎమ్మెల్యేలు ఆదివాసుల సమస్యలు పరిష్కరించి ఐదవ షెడ్యూల్ చట్టాలను హక్కులను కాపాడాలి, పెండింగ్ లో ఉన్న ఆదివాసీ సాగు భూములకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్ట బుక్ లు ఇవ్వాలి.ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, తుడుం దెబ్బ ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన జిల్లా మండల నాయకులు కుంజ నర్సింగ రావు, పూనేం సందీప్ దొర, ఈక విజయ్, మల్లెల సారయ్య,ఈసం రామ స్వామి, లక్ష్మి నర్సు, సమ్మయ్య, జీవన్, మోకాళ్ళ సుధీర్, ఈక వెంకట్, లక్ష్మి నారాయణ, వట్టం శ్రీను బాబు,ఆదివాసీ ఉద్యోగ సంఘం సిద్దబోయిన బిక్షం, చంచ్చ సారయ్య, వాసం కిష్టేదర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు వద్ద ముంపుకు గురైన పొలాలు

గూడూరు, జూలై 21, ప్రభాతవార్త



మండలంలోని భూపతిపేట-సీతానాగారం గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన కల్వర్టు వద్ద పొలాలు నీటి ముంపుకు గురైన సంఘటన సోమవారం జరిగింది. ఈ రెండు గ్రామాల మధ్య వరద నీరు ప్రవహించే కాలువపై నూతనంగా బాక్స్ కల్వర్టు నిర్మాణం చేపట్టారు. కొద్ది రోజుల క్రితమే కల్వర్టు స్లాబు వేసిన సమయంలో సెంట్రింగ్‌కు బదులుగా ఉపయోగించిన మట్టిని తొలిగించకపోవడంతో సోమవారం కురిసిన భారీ వర్షానికి వచ్చిన నీరు బయటికి వెళ్లే పరిస్థితి లేక పక్కనే ఉన్న పొలాలను కమ్మేసింది. వర్షానికి పై నుండి వస్తున్న వరదతో పాటు పక్కనే ఉన్న రాళ్లచెరువు మత్తడి పడితే పొలాలు పూర్తిగా ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాలు ముంపుకు గురైన విషయాన్ని సదరు కాంట్రాక్టర్ దృష్టికి తీసుకుపోగా సోమవారం సాయంత్రం కొంతమేర కాలువ తీయించాడని భూపతిపేట మాజీ సర్పంచ్, రైతు మందారపు సాంబయ్య తెలిపారు. అయితే కల్వర్టు కింద ఉన్న మట్టి పూర్తిగా తీస్తే తప్ప నీటి వరద సాఫీగా వెళ్లదని, అప్పటి వరకు పొలాల్లో నీరు అలాగే కమ్మి ఉంటే తమతో పాటు మరి కొందరు రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసాడు. కల్వర్టు కింద ఉన్న మట్టిని పూర్తిగా తొలిగిస్తే పక్కనే తాత్కాలికంగా నిర్మించిన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోతుందన్న సాకుతో సోమవారం సాయంత్రం కల్వర్టు వద్ద చిన్న కాలువ మాత్రమే తీయించారని, ఇంజనీరింగ్ అధికారులు వెంటనే దీనిపై దృష్టి సారించి కల్వర్టు కింద ఉన్న మట్టిని పూర్తిగా తీయించి తమ పొలాలకు నష్టం జరగకుండా చూడాలని రైతు సాంబయ్య కోరారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫెరెన్స్ లో జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్, జిల్లా అధనపు కలెక్టర్ పి.రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి తెలిపారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయిందని రాష్ట్రంలో తక్కువనమోదైన, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపిస్తున్నాం, పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు గ్రౌండ్ లో ఉండాలన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలి జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసారు.అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షి చేది లేదని ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను ఆదేశిస్తున్నట్లు తెలిపారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలని 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు.యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలని పేర్కొన్నారు.స్టాక్ డిటెల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్నారు. ఆందోళన అవసరం లేదు.. కావాల్సినంత యూరియా స్టాక్ ఉంది అన్నారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండి, రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదు ,ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నట్లు తెలిపారు.గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది అన్నారు.రేషన్ కార్డు విలువ రేషన్ షాపు విలువ పెరిగిందని అన్నారు.ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కోఆర్డినేట్ చేసు కోవాలని,ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని ముఖ్యమంత్రి విడియే కాన్ఫరెన్స్ లో తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఎవో శ్రీధర్ రెడ్డి, డిటిడిఒశంకర్, డీఎస్ఓ మోహన్ బాబు, డి ఎల్ పి ఒ నారాయణ రెడ్డి, డి సి ఓ పద్మజ ,అదికారులు, సిబ్బంది , పాల్గొన్నారు.



# పింగిళి కళాశాలలో జూలై 24న అతిథి అధ్యాపకుల ఎంపిక

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 21:

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళ (డిగ్రీ మరియు పీజీ) కళాశాల (అటానమస్) వడ్డేపల్లి నందు 202526 విద్యా సంవత్సరంనకు గాను వివిధ సబ్జెక్టులలో జూలై 24.గురువారం రోజున ఉ. 11.00 గంటలకు అతిథి ఆధ్యాపకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమోళి ఒక ప్రకటనలో తెలియజేసారు

# పాత ఇంటి టేకు కలప సాధనం

కొత్తగూడ ఆగస్టు 21 ప్రభాతవార్త అక్రమంగా పాత ఇంటి టేకు కలపను వాహనాలు ఆదివారం రాత్రి తరిస్తుండగా విశ్వసనీయ సమాచారంతో చాకచక్యంగా బీట్ ఆఫీసర్ రాకేష్ స్వాధీన పరచుకొని కొత్తగూడ రేంజ్ కి తరలించామని రేంజ్ అధికారి వజహత్ తెలిపారు. కడప ను నల్లబెల్లి మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు ఏ పి 36 టీ ఏ 6163 బుల్లోరా వాహనంలో తరలిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కలప సుమారు రెండు లక్షల పైగా ఉంటుందని తెలిపారు.

# నేడు కస్తూర్బా కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

గూడూరు, జూలై 21, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకుల కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఉందని ఆ కళాశాల ప్రత్యేకాధికారి సునిత తెలిపారు. ఈ స్పాట్ అడ్మిషన్ కొరకు ఎంపిసి గ్రూప్‌లో 15 సీట్లకు అవకాశం ఉందని, ఆసక్తి గల అర్హులైన బాలికలు ఈనెల 22న కస్తూర్బా కళాశాలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావచ్చని కోరారు. పూర్తి వివరాలకు 7013363069 నంబర్ కు కాల్ చేసి సంప్రదించవచ్చని తెలిపారు.

# యువకుడిపై గుర్తుతెలియని వ్యక్తుల దాడి

గూడూరు, జూలై 21, ప్రభాతవార్త

బహిర్భూమికి వెళ్లిన సమయంలో తనపై ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులు, బ్లేడ్లతో దాడి చేసారని మండలంలోని కొల్లాపురం శివారు ఇప్పలతండా గ్రామానికి చెందిన దారావత్ సాయి అనే యువకుడు గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేసాడు. తమ తండా సమీపంలోని చెరువుకట్ట వైపు సోమవారం మధ్యాహ్నం బహిర్భూమికి వెళ్లిన సమయంలో ముఖాలకు ముసుగులు ధరించి వచ్చిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులు, బ్లేడ్లతో తనపై దాడి చేసి మెడపై, ఛాతిపై, చేతులపై గాయపరిచారని, తన మొబైల్‌ఫోన్‌ను కూడా పగులగొట్టారని యువకుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆ సమయంలో తన అన్న శివాజీ పేరు ప్రస్తావించారని, అతని కోసం నెల రోజులుగా వెతుకుతుంటే దొరకడం లేదంటూ తనపై దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో ఆరోపించాడు. వారి నుండి తప్పించుకొని ఇంటికి వెళ్లిన తనను కుటుంబ సభ్యులు సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారని, తనపై దాడికి పాల్పడిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సాయి తన ఫిర్యాదులో పోలీసులకు విజ్ఞప్తి చేసాడు.

# హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలి

కేసముద్రం, జూలై 21, ప్రభాతవార్త

ఆలయ అర్చకులు, పురోహితులు హిందూ ధర్మ రక్షణ కొరకు పాటుపాడాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక, పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్‌కుమార్ కోరారు. కేసముద్రంలోని రామాలయంలో సోమవారం జరిగిన మందిర అర్చక, పురోహిత్ ప్రఖండ సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ సమాజంలో అర్చకులు, పురోహితుల పాత్ర విశిష్టమైనదని, హిందూ సమాజాని జాగృత పరచడంలో కీలక భూమిక పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి కృష్ణమోహన్, మేరుగు నరేష్, దిలీప్, కొమ్ము కేశవరావు, కరుణాకర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మందిర అర్చక పురోహిత్ ప్రఖండ కమిటీని నియమించినట్లు ప్రకటించారు. ప్రముఖ్ గుడి అనంతరాములు, సహప్రముఖ్ పుల్లెల విజయభాస్కరశర్మ, సంపర్క్ ప్రముఖ్ బెజ్జంకి శరత్‌చారి, సేవా ప్రముఖ్ యశ్వంత్‌చారి, బ్రాహ్మణేతర పూజారి అరింధల ప్రభాకరచారి, ప్రశిక్షణ ప్రముఖ్ గాంతి వెంకటరెడ్డిలను నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా గంప శ్రావణ్‌కుమార్‌ను జిల్లా బ్రాహ్మణ పూజారి కమిటీ ప్రముఖ్‌గా నియమించినట్లు తెలిపారు.



# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం

## రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





*బీబీనగర్, జులై 21 ప్రభాతవార్త*

:ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన పేదలందరికీ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పిఆర్ జి గార్డెన్ లో సోమవారం నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని, గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపరుచుకోవాలని, ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి రేషన్ కార్డులు లేని వారు ప్రజా ప్రభుత్వం ఇప్పుడు పంపిణీ చేస్తున్నదని, వాటిని పొందిన రేషన్ కార్డుల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీ లతోపాటు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చింది అని తెలిపారు. ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందిస్తున్న ఘనత దేశంలో ఏ ప్రభుత్వానికి లేదని అన్నారు. గత మూడు నెలల నుంచి ఉగాది పండుగ తర్వాత మొదటగా సన్న బియ్యం పథకం, రెండవది పేదలకు ఇండ్లు ఇచ్చే కార్యక్రమం, వైయస్సార్ కాలంలో ఇచ్చిన రేషన్ కార్డులు తరువాత ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇక మూడవ పండుగ అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలు గుర్తు రాలేదని అన్నారు. కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా మిగిల్చినప్పటికిని, సంక్షేమ పథకాలు అందించిన ఘనత దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజాపాలనకు దక్కుతుందని అన్నారు. దాదాపు 32వేల కుటుంబాలకు మేలు చేస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ కు, కేటీఆర్ కు, హరీష్ రావులకు సోయి లేదని ఎద్దేవ చేశారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు ఏమాత్రం మేలు జరగలేదని అన్నారు. ప్రజలకు మంచినీరు అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాది గాని ఇతర పిల్ల కాలువలకు సుమారు 500 కోట్లు పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రజల సమస్యలపై, భువనగిరి నియోజకవర్గ సమ స్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ద్వారా తెలుసుకొని ప్రతి సమస్యకు స్పందిస్తున్నట్లు తెలి పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు ప్రతి శాఖ మంత్రులు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో నియోజకవర్గ నుండి ఏ ఎమ్మెల్యే సమస్యలను తీసుకపోయి వాటిని పరిష్కరించిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు మార్పు కోరుకున్న దిశగా, ప్రజలు ఆశించిన విధంగానే ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 కే గ్యాస్ పంపిణీ, ఇలా అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం ఇస్తున్నదని తెలిపారు. ఇన్ని పథకాలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇకముందు కూడా మంచి పనులు చేయాలంటే ఇకముందు కూడా మీ ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి ఆర్టీవో కృష్ణారెడ్డి, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సుభాషిని, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు గోలి పింగళ్ రెడ్డి, ఫోటోల్ల శ్యామ్ గౌడ్, పంజాల రామాంజనేయులు గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, దండెం ప్రభాకర్, సురకంటి సత్తిరెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, సాయి, సురేష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు

# గోల్డ్ షాపు లూటీ, 18 కేజీల బంగారం చోరీ

## .గ్యాస్ కట్టర్ వెనుకున్న షట్టర్ తొలగింపు.

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహా

*.సూర్యాపేట జులై 21ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలో భారీ బారి చోరి . పోలీసుల, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. పట్టణంలోని ఎంజీ రోడ్లోని సాయి,సంతోషి షాపు దుకాణ దారుడు తేక్లిషోర్ ఎప్పటి లాగే ఆదివారం,దుకాణాన్నిమూసి వెళ్ళాడు. సోమవారం ఉదయం షాపు ఎప్పటి లాగానే,ఓపెన్ చేసి చూే సరికి , అందులోని విలువైన వస ్తువులు లేకపోవడంతో, చోరీ జరిగి నట్లుగుర్తించాడు. భారీగా బంగారం దొంగలు ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. సాయి సంతోషి షాపు వెనుక నుండి బాలాజీ గ్రాండ్ ,ఎదురుగా ఉన్న రెండు బాత్రూం లోకి రంధ్రాలు , పెట్టి గ్యాస్ కట్టర్లతో షట్టర్లను కట్ చేసి. దొంగలు లోపలికి వెళ్లారని తెలిపారు. 2011లో పట్టణంలో మరో బంగారం షాపులో ఇదే తరహాలో బంగారం చోరీజరిగిందని గుర్తు చేశారు. బంగారం చోరీచేసిన దొంగల ముఠాని తొందరగా పట్టుకోడానికి ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. బాధితులు తెలిపివివరాల ప్రకారం దాదాపు 15 నుంచి18 కేజీల బంగారం దోచుకెళ్లినట్లు అంచనా.వేస్తున్నామన్నారు. సమగ్ర విచారణ చేసినిందితులను తొందర్లోనే పట్టుకుంటామని, ఆయన వెల్లడించారు. దుకాణం వెనుకభాగం నుంచి షాపులోకి ఎంట్రీ ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ. నిందితులను తొందరగానే పట్టుకొని దొంగలించిన సొమ్మని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## వర్షాల నేపథ్యంలో హైదరాబాదులో 150 బృందాలు ఏర్పాటు

## కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

## ప్రతిరోజు నివేదికలు ప్రభుత్వానికి పంపాలి

## కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్, జిల్లా అధనపు కలెక్టర్ పి.రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి తెలిపారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయిందని రాష్టంలో తక్కువనమోదైన, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపిస్తున్నాం, పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు గ్రౌండ్ లో ఉండాలన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలి జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదని ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను ఆదేశిస్తున్నట్లు తెలిపారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలని 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం



ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు. యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలని పేర్కొన్నారు. స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్నారు. ఆందోళన అవసరం లేదు.. కావాల్సినంత యూరియా స్టాక్ ఉంది అన్నారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండి, రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదు ,ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నట్లు తెలిపారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది అన్నారు. రేషన్ కార్డు విలువ రేషన్ షాపు విలువ పెరిగిందని అన్నారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో ఆర్డినేట్ చేసు కోవాలని,ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని ముఖ్యమంత్రి విడియే కాన్ఫరెన్స్ లో తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఏవో శ్రీధర్ రెడ్డి, డిటిడిఓశంకర్, డీఎస్ఓ మోహన్ బాబు, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి, డి సి ఓ పద్మజ ,అదికారులు, సిబ్బంది , పాల్గొన్నారు.